


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త





epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 10+4 వెల : 8.00








# డా|| బి.ఆర్.అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం

## గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారి చేతులమీదుగా ప్రారంభోత్సవం

30 ఏప్రిల్ 2023, హైదరాబాద్

అనతికాలంలోనే అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ దేశానికి దిక్సూచిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. సంక్షేమంలో స్వర్ణయుగాన్ని సృష్టిస్తూ, అభివృద్ధి పథంలో అగ్రగామిగా పరుగులు తీస్తున్నది. నూతన సచివాలయ భవనానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరుపెట్టి యావద్భారత దేశం ముందు గొప్ప ఆదర్శాన్ని ముందుంచింది. అధునాతనమైన సచివాలయం వేదికగా తెలంగాణ ప్రజల సేవకు పునరంకితమవుతున్నది తెలంగాణ ప్రభుత్వం.

విశేషాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రతిపత్తిని చాటే విధంగా ఆరు అంతస్తుల భవనం
- అడుగడుగునా అద్భుతమైన వాస్తు కౌశలం ఉట్టిపడేలా నిర్మాణం
- అత్యాధునిక సాంకేతిక అంశాలతో అనుసంధానం
- సువిశాలంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల కార్యాలయాలు
- పచ్చదనం అలరారే విధంగా పరిసరాలు
- ప్రతి అంతస్తులో సమావేశమందిరాలు
- ఉద్యోగులకు సౌకర్యవంతమైన వసతులు
- పర్యావరణ హిత నిర్మాణం, సౌరవిద్యుత్తు వినియోగం
- సువిశాలమైన పార్కింగ్

**తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది**

భవన విశేషాలు

మొత్తం స్థలవిస్తీర్ణం
28
ఎకరాలు

నిర్మాణ విస్తీర్ణం
8,58,530
చదరపు అడుగులు

ప్రధాన భవనం నిర్మాణ విస్తీర్ణం
7,79,982
చదరపు అడుగులు

భవనం ఎత్తు
265 అడుగులు | 6 అంతస్తులు

భవనం చుట్టూ పచ్చదనం
2 ఎకరాలు

ముందుభాగంలో పచ్చదనం
5 ఎకరాలు

జారీ చేసిన వారు: కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



శనివారం తిరుమలలో గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

## సాంప్రదాయదుస్తుల్లో వెంకన్న ఆశీస్సులందుకున్న గవర్నర్ జస్టీస్ నజీర్

**తిరుమల, ఏప్రిల్ 29ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా మంచిజరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని రాష్ట్ర గవర్నర్ జస్టీస్ అబ్దుల్‌నజీర్ ప్రార్థించారు. గవర్నర్ హోదాలో తొలి సారిగా శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబ సభ్యులతో కలసి తిరుమల ఆలయం వద్దకు విచ్చేశారు. ఇక్కడ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న గవర్నర్ జస్టీస్ అబ్దుల్ నజీర్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరుని దివ్యమంగళరూపాన్ని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, స్వామివారి శేషవస్త్రం అందజేశారు.

ఆలయంలోపల ఆద్యంతం ఆధ్యాత్మికతతో స్వామి వారిసేవలో తరించారు. అంతకుముందు గవర్నర్ జస్టీస్ నజీర్ తిరుమల క్షేత్రసాంప్రదాయం ప్రకారం తొలుత వరాహ స్వామిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గవర్నర్ పర్యటనలో ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, 1టౌన్ సిఐ జగన్మోహన్‌రెడ్డి, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7156, మృతి 25 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7156 కేసులు నమోదయ్యాయి. మృతి 25 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,39,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,56,693మంది కోలుకోగా 51,314మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,508 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,64,977కి చేరగా, 80,11,747మంది వరకు కోలుకున్నారు. 1,48,513మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,93,429కి చేరింది. అందులో 68,09,803మంది కోలుకున్నారు. 71,815మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,083కి చేరింది. అందులో 40,44,331 మంది కోలుకున్నారు. 40,347మంది మరణించారు.

# ఇక పట్టణాలకు కొత్త శోభ

≫ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు. వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు తనిఖీలరు చేయాలన్నారు. తమ పరిధిలోని సుమారు ఆరు/ఏడు కిలో మీటర్ల మేర నిరంతర పర్యవేక్షణతో పాటు పైన పేర్కొన్న వాటిపై నిరంతర తనిఖీలు చేస్తామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడేళ్లలో టిడ్కో ఇళ్ల కోసం రూ.4500లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారుల నివేదికను అనుసరించి సిఎం జగన్ తెలిపారు, కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్లు గతంలో ప్లాన్ చేసారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు. పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఇవి లేక పోతే టిడ్కో ఇళ్లున్న కాలనీలు మళ్లీ మురికి వాడలుగా మారుతాయన్నారు. టిడ్కోఇళ్లను అత్యంత సుందరంగా, సమస్త సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరపాలక సంస్థలు. పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకంశంగా తీసుకోవాలన్నారు. 16762 రోడ్లుకు సంబంధించి 4396.65 రిలో మీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం కోసం రూ.1826.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు.. ఎయిర్‌పోర్టుల నుంచి నగరాలకు వెళ్లే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ (గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయంనుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్లే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి, లేనిది గమనించాలన్నారు.

విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. విజయవాడ నగరంలోని కాల్వ గట్టలపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు. వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు. నగరాలు, పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవోవర్లును, ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపంచాయతీ, పురపాలక, నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పించేందు కోసమే ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకునివస్తోందన్నారు. మంచినీటి, అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల తదితర వ్యవస్థల్లో అత్యంత ప్రయోజనకరమైన మార్పులను తెస్తామని స్పష్టం చేసారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలన్నింటికి కచ్చితంగా ఇంటి సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సమగ్ర నివేదికను తీసుకుంటున్నామన్నారు. సుమారు 75 కిలోమీటర్ల మేరకు మెట్రో రైల్ ప్రతిపాదనలను జరిగినట్లు వివరించారు. రాష్ట్రంలో మహిళా మార్ట్‌లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. వీటికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అవసరమన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్తు స్తంభాలు తొలిగించినట్లు అధికారుల నివేదిక స్పష్టం చేసిందన్నారు. సీడ్‌యాక్సెస్ రోడ్డు(ఇ-3)పైన దృష్టి పెట్టి అధికారులు పనిచేయాలన్నారు.

శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి, తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. గుంతలు పడితే వెంటనే పూడ్చి వేయాలన్నారు. నాడు, నేడు పదకం కింద మున్సిపాలిటీలు, కార్పొరేషనుల్లో రోడ్లు నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు. విశాఖ మెట్రోపాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్దబడాలన్నారు.



నృత్యకళాకారులతో కలిసి నాట్యం చేస్తున్న మంత్రి రోజా

# ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తాం

## మంత్రులు రోజా, అంబటి

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తామని మంత్రులు ఆర్కే రోజా, అంబటి రాంబాబు అన్నారు. విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి కళా క్షేత్రంలో ప్రపంచ నాట్యదినోత్సవాల్లో భాగంగా శనివారం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కూచిపూడి, భారత నాట్యంతో పాటు సంప్రదాయ నాట్యాలకు మంచి ప్రోత్సహం ఇస్తామన్నారు. మన సంప్రదాయక నృత్యరీతిలకు ప్రాశ్చాత్య నాట్యాలు ఎంత మాత్రం సరితూగవన్నారు.

నాట్యంలో అపార ప్రతిభను కన్పరిచిన వారికి సాంస్కృతికశాఖ పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. నృత్య కళాకారులు ప్రత్యేక ప్రోత్సాహాలు, క్షేత్ర స్థాయి నుంచి నృత్యపోటీలు నిర్వహించి అవార్డులు ఇస్తామన్నారు. నాట్యరీతులన్నింటికి ప్రభుత్వం మంచి ప్రోత్సహం అందిస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రఖ్యాత నృత్యకులు తమ ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో చేసారు. అత్యంత ఆహ్లాదకరంగా ఈ ప్రదర్శనలు చేసారు.

ఈ నృత్య ప్రదర్శకులతో కలిసి మంత్రి రోజా నర్తించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక అంశాలను హావభావాలతో నృత్యరూపకంగా ప్రదర్శించే అవకాశం భారతీయ నృత్యరూపకాలకే ఉందన్నారు. కూచిపూడి సహజత్వానికి దగ్గరైన అంశాలతో ఉంటుందన్నారు. భామా కలాపం నృత్యరూపక ప్రదర్శన అద్భుతమన్నారు. కూచిపూడితో కలిపి భారత నాట్యం చేసే మంచి డ్యాన్సర్లు మనకు ఉన్నారన్నారు. ప్రపంచ నాట్య దినోత్సవాల్లో భాగంగా రోజా పలువురు నృత్యకారిణిలు అవార్డులతో, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు.

# కార్మికులు

≫ తాలు వచ్చాయన్నారు. ఇదే సమయంలో కార్మికులు అందరూ నిరవధిక సమ్మెను విరమించి ఆదివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లు హామీ ఇవ్వడంతో ఇకపై టిటిడిలో పారిశుధ్య కార్మికులకు కష్టాలు ఉండవన్నారు. అన్ని విధాలా ఆదుకుంటున్నామని, సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలిగించకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ చెవిరెడ్డి తెలిపారు. కార్మికుల కష్టాలు తెలుసుకుని కుటుంబసభ్యుడిగా వారిపట్ల సానుకూలంగా స్పందించిన చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి 3వేలమంది కాంట్రాక్టుకార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కొట్టివేత

≫బెయిల్ ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి సిబిఐ అధికారులకు సహకరించారని వారు తెలిపారు. అయితే సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌నువ్యతిరేకించారు. వివేకా హత్యకేసులో భాస్కర్ రెడ్డి కీలకమైన నిందితుడని, ఈ కేసు విచారణ కీలక దశలో వున్నందున, ఈ తరుణంలో ఆయనకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని వారు కోర్టుకుతెలిపారు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేసే అవకాశం వుంద ని వారు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న సిబిఐ కోర్టు భాస్కర్ రెడ్డికి మే నెల 10వ తేదీ వరకు రిమాండు విధించింది. దీంతో సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలు కు తరలించారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 274348
2nd Prize Rs.7000/- 85014
3rd Prize Rs.3500/-
05324 12224 19250 46372 59733
75702 85695 90524 97870 97911
4th Prize Rs.200/-
1638 4208 4646 4922 6434 6531 7099
7769 8082 9849
5th Prize Rs.100/-
1409 1466 2561 3451 3866 4144 4741
5238 6602 8775
6th Prize Rs.50/-
0127 1904 2710 4119 5390 6739 8818
0613 1939 2961 4222 5511 6761 9296
0672 1942 2982 4232 5540 6767 9300
0772 1987 3188 4386 5585 6921 9305
1042 2118 3194 4458 5613 7487 9584
1061 2187 3197 4655 5800 7666 9615
1184 2249 3257 4671 5804 7803 9648
1437 2272 3453 4709 6028 7831 9821
1472 2281 3461 4852 6090 7989 9902
1521 2282 3675 4868 6137 8088 9935
1562 2328 3725 4924 6466 8101
1703 2333 3889 5006 6472 8118
1705 2361 3913 5021 6614 8333
1729 2418 3992 5132 6617 8410
1774 2493 4084 5372 6716 8478

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 449973
2nd Prize Rs.7000/- 49560
3rd Prize Rs.3500/-
14802 38678 61787 64097 75075
84557 86307 86425 96277 96788
4th Prize Rs.200/-
0137 3349 3421 3546 5448 5728 6093
6220 8482 8586
5th Prize Rs.100/-
0083 4089 4717 5451 5845 6046 8188
8249 9085 9215
6th Prize Rs.50/-
0037 0943 2573 4291 5583 7846 9111
0064 1073 2959 4667 5677 7911 9451
0094 1129 2670 4703 5768 8074 9471
0144 1302 2716 4707 5841 8141 9555
0154 1532 2723 4750 6119 8309 9564
0202 1536 2759 4757 6681 8319 9685
0285 1607 2859 4792 6691 8371 9720
0286 1616 3050 4828 6709 8382 9789
0287 1702 3123 5022 6943 8483 9831
0331 1738 3248 5108 7032 8689 9833
0340 1925 3567 5181 7126 8767
0501 1938 3621 5316 7293 8838
0548 1982 3766 5369 7362 8926
0670 2275 4103 5406 7608 9075
0757 2356 4269 5447 7736 9078

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 742159
2nd Prize Rs.7000/- 72099
3rd Prize Rs.3500/-
01506 01968 19627 54599 57721
65010 65066 71079 77384 83389
4th Prize Rs.200/-
0304 0403 0910 1538 5778 7167 7707
7888 8962 9134
5th Prize Rs.100/-
4592 4821 4881 4892 5565 6054 7309
8397 9494 9809
6th Prize Rs.50/-
0162 1837 3875 5104 6673 7940 9352
0208 1845 3934 5111 6814 8005 9499
0246 1896 4075 5143 7070 8199 9526
0298 2077 4082 5152 7235 8506 9549
0577 2486 4145 5202 7236 8708 9617
0591 2643 4196 5453 7250 8758 9648
0614 2819 4225 5653 7251 8764 9687
0675 2892 4276 5726 7405 8891 9775
0713 2944 4311 5737 7439 8915 9793
0965 3046 4322 5999 7481 8976 9914
1011 3164 4486 6032 7520 9079
1042 3284 4629 6417 7567 9222
1121 3434 4773 6466 7585 9239
1275 3621 4784 6512 7621 9302
1794 3662 4826 6660 7725 9318

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 983864
2nd Prize Rs.7000/- 63093
3rd Prize Rs.3500/-
08784 13909 14117 16405 42607
47180 65397 84484 86643 88192
4th Prize Rs.200/-
2227 2456 2567 3849 5875 5927 6307
6549 7515 8571
5th Prize Rs.100/-
1765 2288 3188 4600 4604 4994 7164
7338 9412 9930
6th Prize Rs.50/-
0049 0921 2922 4413 6264 7615 9229
0094 0937 2955 4671 6356 7835 9294
0147 1018 2968 4969 6488 7850 9369
0212 1105 3394 5060 6616 7962 9501
0422 1384 3578 5292 6638 8165 9521
0471 1496 3726 5344 6774 8467 9556
0506 1687 3770 5371 6793 8524 9617
0533 1709 3888 5468 6833 8588 9632
0536 1859 3961 5528 6915 8671 9825
0577 1973 4042 5574 7034 8945 9927
0655 2026 4182 5777 7146 9001
0668 2296 4238 5843 7178 9002
0805 2538 4261 5985 7199 9066
0870 2565 4278 6005 7418 9086
0894 2819 4287 6169 7563 9181

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 614537
2nd Prize Rs.7000/- 14592
3rd Prize Rs.3500/-
02100 21144 37355 39225 47077
49395 64921 76231 79755 93248
4th Prize Rs.200/-
0000 2171 2412 5035 5120 5184 5616
7196 8638 9146
5th Prize Rs.100/-
1251 1772 2557 3075 3399 6504 6741
8420 8563 9959
6th Prize Rs.50/-
0067 1124 3015 4550 6320 7531 9090
0179 1342 3033 4650 6611 7627 9202
0262 1403 3099 5094 6706 7711 9203
0306 1457 3105 5186 6720 7725 9262
0410 1476 3121 5247 6731 7902 9382
0608 1611 3174 5305 6830 8091 9526
0632 1781 3445 5456 6847 8139 9613
0640 2217 3791 5458 6983 8250 9646
0648 2321 4020 5509 7036 8304 9669
0708 2365 4071 5567 7078 8400 9986
0725 2566 4193 5756 7114 8449
0773 2783 4206 5817 7125 8505
0811 2914 4482 5860 7399 8517
0903 3004 4522 6032 7415 8713
1043 3011 4532 6280 7467 8961

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 314482
2nd Prize Rs.7000/- 37793
3rd Prize Rs.3500/-
07928 11860 18582 20843 42442
44462 44900 58626 63667 86736
4th Prize Rs.200/-
0192 1437 1902 3063 4193 4352 7740
7856 8341 8412
5th Prize Rs.100/-
0681 1103 1202 4515 4751 5223 6713
8504 8928 9085
6th Prize Rs.50/-
0011 1115 2366 3593 6034 7717 8975
0040 1134 2379 3876 6138 7749 9024
0111 1227 2405 4062 6252 7788 9130
0221 1290 2610 4476 6283 7810 9218
0357 1308 2653 4548 6288 8013 9368
0376 1328 2692 4680 6334 8422 9417
0443 1522 2716 4715 6424 8477 9437
0458 1623 2938 4730 6528 8544 9589
0462 1681 2958 4762 6754 8702 9696
0582 1781 3008 4785 6784 8712 9987
0594 1954 3025 4808 6960 8848
0813 1961 3058 5347 7083 8863
0884 2017 3191 5723 7165 8890
0973 2065 3209 5771 7323 8917
1047 2138 3484 5841 7407 8918

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 252914
2nd Prize Rs.7000/- 91355
3rd Prize Rs.3500/-
07319 13093 20622 21067 22366
61478 64430 71645 80298 99112
4th Prize Rs.200/-
0376 0709 2946 3012 3223 4134 4837
6846 9427 9509
5th Prize Rs.100/-
0793 1537 2399 2721 2863 4475 7011
7707 8962 9116
6th Prize Rs.50/-
0023 1601 2455 4024 5434 7108 8585
0080 1671 2504 4028 5527 7295 8721
0106 1702 2633 4176 5584 7349 8796
0164 1738 2787 4454 5645 7430 8863
0270 1758 2811 4491 5664 7441 8972
0336 1764 2944 4676 5784 7590 9038
0423 1792 3127 4737 5872 7695 9328
0441 1870 3343 4784 5886 7702 9480
0588 1908 3463 4821 6177 7804 9674
0614 1983 3575 4825 6339 7866 9787
0822 2221 3707 4856 6438 7885
0937 2245 3756 4899 6609 7927
1395 2265 3783 5075 6619 8399
1507 2326 3901 5303 6649 8412
1546 2347 3912 5319 6952 8422

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 746790
2nd Prize Rs.7000/- 76566
3rd Prize Rs.3500/-
03515 05678 13357 20941 35691
42624 45110 52105 80721 84842
4th Prize Rs.200/-
2152 2500 2949 3740 4918 7251 7506
8208 8327 8458
5th Prize Rs.100/-
0605 0670 2812 3312 3898 4503 6674
6785 7632 8187
6th Prize Rs.50/-
0056 1670 2946 4666 5781 7423 8941
0252 1825 3077 4674 5889 7548 9143
0255 1867 3204 4742 5923 7578 9154
0309 1875 3320 4779 5928 7655 9239
0462 2036 3339 4898 5996 7692 9616
0629 2112 3399 5155 6197 7716 9721
0747 2162 3486 5158 6361 7760 9753
0760 2178 3555 5308 6550 7902 9765
0846 2220 3758 5473 6555 7981 9842
0911 2421 3920 5512 6579 8198 9907
1161 2505 3927 5552 6638 8279
1179 2577 4012 5641 7275 8299
1249 2810 4021 5666 7358 8605
1360 2819 4156 5744 7404 8841
1528 2861 4181 5766 7407 8912

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 422907
2nd Prize Rs.7000/- 37421
3rd Prize Rs.3500/-
01963 22000 34461 44611 56256
77348 77974 79943 81835 86263
4th Prize Rs.200/-
0807 1413 1603 1677 4529 4850 5081
7779 8539 8866
5th Prize Rs.100/-
0144 2480 2734 3368 4153 5331 7032
7528 9441 9715
6th Prize Rs.50/-
0029 1339 3082 4877 6138 7397 9262
0119 1349 3153 4927 6183 7449 9273
0171 1376 3412 5035 6211 7618 9453
0237 1437 3457 5040 6234 7889 9530
0240 1547 3627 5116 6524 7990 9543
0278 1597 3756 5246 6541 8003 9564
0459 1709 3770 5364 6706 8067 9735
0475 2242 3843 5623 6813 8212 9785
0744 2321 3882 5637 6821 8259 9852
0857 2496 3917 5668 6830 8269 9873
0939 2760 4046 5720 6999 8319
1007 2880 4149 5935 7007 8507
1028 2887 4178 5955 7069 8703
1070 2987 4266 6065 7204 8760
1297 3081 4838 6135 7245 9168

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 137510
2nd Prize Rs.7000/- 54295
3rd Prize Rs.3500/-
06074 11510 15685 24719 29077
30358 52030 54811 55792 82046
4th Prize Rs.200/-
0199 1549 2542 2654 6084 6369 7069
8040 8121 8944
5th Prize Rs.100/-
0276 1769 4258 4991 5163 5242 6930
7084 8168 8886
6th Prize Rs.50/-
0134 1212 2986 4498 5592 8457 9559
0163 1341 3007 4553 5804 8731 9633
0202 1389 3153 4658 5976 8812 9635
0393 1632 3255 4744 6357 8822 9648
0440 1961 3318 4831 6470 8824 9693
0443 1976 3320 4958 6514 8855 9733
0482 2038 3514 5042 6543 8856 9759
0507 2107 3662 5116 6566 8916 9850
0760 2226 3719 5305 6784 8975 9871
0800 2279 3758 5328 7042 8981 9988
1123 2369 3764 5337 7358 9029
1134 2482 3836 5343 7359 9158
1142 2573 4004 5434 7511 9374
1144 2663 4381 5446 7980 9480
1190 2773 4442 5572 8437 9511

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 948703
2nd Prize Rs.7000/- 83207
3rd Prize Rs.3500/-
15627 26658 37126 48306 59165
61238 72269 83731 83926 94408
4th Prize Rs.200/-
0684 1763 1806 2972 3435 5361 5411
5767 9156 9434
5th Prize Rs.100/-
0014 0376 0745 2001 3804 4237 5617
5709 6176 8308
6th Prize Rs.50/-
0019 1722 3988 5277 6861 7996 8996
0045 1791 4054 5516 7084 8041 9004
0055 1937 4133 5793 7147 8069 9070
0069 2131 4199 5822 7153 8140 9074
0099 2155 4285 6014 7251 8184 9541
0475 2237 4388 6052 7274 8191 9587
0608 2290 4405 6081 7408 8192 9654
0659 2675 4472 6150 7475 8193 9777
0665 3106 4547 6338 7493 8230 9871
0702 3230 4774 6389 7518 8275 9899
0837 3459 4888 6521 7520 8329
0862 3566 4900 6602 7642 8484
1108 3615 5073 6629 7883 8514
1269 3766 5092 6690 7955 8852
1643 3805 5268 6741 7987 8943

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 214236
2nd Prize Rs.7000/- 82751
3rd Prize Rs.3500/-
14788 25505 36446 47452 58534
69220 69890 71294 82275 93113
4th Prize Rs.200/-
0671 2094 3173 3350 3463 3549 5797
6357 6839 8895
5th Prize Rs.100/-
0595 0821 1560 2828 3296 4034 4917
5213 6180 8675
6th Prize Rs.50/-
0562 1873 3333 5288 6732 7822 9059
0736 1989 3771 5437 6762 7875 9123
0746 2055 3805 5447 6850 7891 9164
0847 2126 3927 5563 6980 7933 9312
0911 2147 4021 5740 7054 8102 9334
0967 2372 4268 5991 7276 8134 9367
0971 2540 4280 6026 7284 8467 9455
1128 2690 4537 6045 7356 8485 9550
1131 2729 4576 6189 7392 8511 9677
1320 2962 4608 6261 7440 8531 9855
1625 3111 4870 6402 7588 8549
1634 3145 4890 6449 7591 8640
1649 3172 5069 6467 7639 8900
1826 3238 5075 6520 7800 8947
1834 3241 5262 6544 7805 8974

# అన్ని వసతులతో ఇళ్లు

≫ఇంట్లో ఉన్నవారు వచ్చే నెల నుంచి అద్దెచెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మహిళామార్ట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో భూమి విలువ పెరుగుతుందన్నారు. గృహాలన్ని మహిళలు పేరున రిజిస్ట్రేషన్ జరిగినట్లు వివరించారు. 4 ఏళ్లలో సంక్షేమ పథకాలు అమలు చేయడమైందని, ప్రతీ ఇంటిలో ఏదో ఒక పథకంతో ఒకరైనా లబ్ధి పొందేవాడు ఉంటారన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, జిల్లాలో పోర్టు నిర్మాణంకు శంకుస్థాపన జరిగిందని, జిల్లాకు అందుబాటులో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు తాగునీటి సమస్య ఉండదని అన్ని హంగులతో నివాసయోగ్యమైన గృహాలను లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు.

టిడ్కో చైర్మన్ జమాన్మన ప్రసాద్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు 24 పట్టణాలలో పూర్తి చేయగా శ్రీకాకుళం 25 పట్టణంగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు 50వేల గృహాలు లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదోడి సొంతింటి సాకారమైందన్నారు. తాగునీటికి సుమారు 16 కోట్లు వెచ్చించి నాగావళి నది ఉంచి పైపులు ద్వారా నీరు తీసుకు వచ్చి 24 గంటలు ఉంటుందన్నారు. ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసినట్లు వివరించారు. అన్నిసదుపాయాలతో లబ్ధిదారులకు గృహాలు అందించినట్లు ఆయన తెలిపారు. ఏపీ టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరు శ్రీధర్ మాట్లాడుతూ పాత్రునివలస టిడ్కో గృహాలకు 5 కిలోమీటర్ల నుంచి నాగావళి నది నుంచి తాగునీరు తీసుకు వచ్చేందుకు 16 కోట్లురూపాయలు వెచ్చించినట్లు వివరించారు. పట్టాలు ఇవ్వడం అనేది దేశంలో ఎక్కడా లేదన్నారు. 30లక్షల మందికి పట్టాలు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. గృహనిర్మాణానికి అధికారులు అందరూ సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు పూర్తిస్థాయిలో పూర్తి చేసి నివాస యోగ్యత కలిగిన గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అధికారిగా, జిల్లా కలెక్టర్‌గా ఉంటూ లబ్ధిదారులకు గృహాలు అందించడం వలన చాలా సంతోషంగా ఉందన్నారు. పాత్రునివలస సైట్‌లో మొత్తం 1280 ప్లాట్లుకు 1280 ప్లాట్లు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పూర్తి అయినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, మురుగునీటి శుద్ధి కేంద్రం వంటి మౌళిక సదుపాయాలతో లబ్ధిదారునికి అందజేస్తున్నట్లు తెలిపారు. గృహాలు నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు జిల్లాకు 74 వేలు మంజూరైనట్లు వెల్లడించారు. 7 పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం చేయడమైందని ఆ గ్రామాలకు పూర్తి సదుపాయాలు కల్పిస్తామని పేర్కొన్నారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, మూలపేట పోర్టునిర్మాణం వలన శ్రీకాకుళం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాపు కార్పోరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్ కళింగ కోమటి కార్పోరేషన్ అధ్యక్షులు అందవరపు సూరిబాబు, మాజీ సర్పంచ్ గాంధీ, మున్సిపల్ కార్పోరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, పద్మావతి మాట్లాడుతూ అన్ని హంగులతో పూర్తిస్థాయిలో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు.

# తెలుగు విద్యార్థుల హవా

≫ నిర్వహించారు. శనివారం పేపర్-1 ఇంజనీరింగ్‌కు సంబంధించిన ఫలితాలను ప్రకటించారు. పేపర్-2ఏ(బీఆర్క్), పేపర్-2బి(బి ప్లానింగ్) ఫలితాలను సపరేట్‌గా విడుదల చేయనుంది. జేఈఈ మెయిన్-2023కి సంబంధించి జనవరి 24, 25, 29, 30, 31 ఫిబ్రవరి1 తేదిల్లో మొదటి సెషన్‌ను.. ఏప్రిల్ 6, 8, 10, 11, 12, 13, 15 తేదిల్లో రెండో సెషన్‌ను నిర్వహించారు. తెలుగుతోపాటు 13 ప్రాంతీయ భాషల్లో పరీక్షను నిర్వహించారు. దేశంతోపాటు ఇతర దేశాల్లో కలిపి 325 నగరాల్లో 457 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. ఇతర దేశాల్లోని 23 నగరాల్లోనూ జేఈఈ మెయిన్ పరీక్షను నిర్వహించారు. రెండు సెషన్‌లలో 11,62,398 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో.. 11,13,325 మంది పరీక్షలకు హాజరయ్యారు.

**తెలంగాణకు చెందిన 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థుల వివరాలు..**

మొదటి ర్యాంకు సాధించిన సింగరాజు వెంకట్ కౌండిన్య, అల్లం సుజయ్ (6) వావిలాల చిద్విలాస్ రెడ్డి (7), బిక్కిన అభినవ్ చౌదరి (8), అభినీత్ మాజెట్టి (10), గుత్తికొండ అభిరామ్ (17), మేడపురం లక్ష్మీనరసింహా మాధవ్ భరధ్వాజ్ (18), పాలూరి జ్ఞాన కౌశిక్‌రెడ్డి (20), రమేష్ సూర్య తేజ (21), నందిపాటి సాయి దుర్గరెడ్డి (40), ఈవూరి మోహన శ్రీధరరెడ్డి (41).

**100 పర్సంటైల్ సాధించిన ఎపి విద్యార్థులు**

కల్లకూరి సాయినాథ్ శ్రీనాథ్ (2), పునుమళ్లీ లోహిత్ ఆదిత్య సాయి (12), సి మిఖిల్ (35), నిమ్మకాయల ధర్మతేజ రెడ్డి (37), దుగ్గినేని వెంకట యోగేష్ (38),

**నేటి నుంచి అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ**

నేటి(ఆదివారం) నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు రిజిస్ట్రేషన్లను ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్లను తీసుకోనున్నారు. మే 7 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. అయితే దరఖాస్తు ఫీజును మాత్రం 8 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. మే 29 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 పరీక్ష జూన్ 4న పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. పేపర్-2 ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్‌కు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 11న విడుదల చేసి.. జూన్ 18న అడ్వాన్స్‌డ్ ఫలితాలను విడుదల చేయడానికి ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రణాళికను సిద్ధం చేసింది.

## వారం - వర్జ్యం

**30-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
దశమి సా.06-46; మఖ మ.02-10
వర్జ్యం రా.10-56 ల 12-41
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** మానసిక భయం. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. చర్చలు వాయిదా.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కన్య:** మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు కొనుగోలు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు. వాహన యోగం.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. సంయమనం పాటించండి.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
100 లోపు ర్యాంకులు
29
శ్రీచైతన్య విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 10+4 వెల : 8.00

JEE- MAIN 2023లో
JEE- ADVANCEDకి
అర్హత సాధించిన ర్యాంకులు
18736
శ్రీచైతన్య విద్యాసంస్థలు

Infinity Learn BY SRI CHAITANYA

శ్రీచైతన్య విద్యాసంస్థలు

Sri Chaitanya Educational Institutions INDIA

38 Years of Excellence 1986-2023

JEE-MAIN 2023 ఫలితాలు

ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే ఓపెన్ కేటగిరీలో
ఆలిండియా 1st ర్యాంక్‌తో పాటు టాప్ 100లోపు
23 ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్!
ఇన్ని ర్యాంకులు మరే ఇతర విద్యాసంస్థకూ లేనే లేవు!

300/300 MARKS



ALL INDIA OPEN CATEGORY
1 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
S. VENKAT KOUNDINYA
Appl. No. 230310124339



ALL INDIA OPEN CATEGORY
10 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
K. SAINADH SRIMANTH
Appl. No. 230310286801 (EWS)



ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 29 ర్యాంకులు

| Rank | Name | Appl. No. |
|---|---|---|
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 (DLP) |
| 15 | VAVILALA CHIDVILAS REDDY | 230310481885 |
| 16 | BIKKINA ABHINAV CHOWDARY | 230310146952 |
| 20 | RAGHAV GOEL | 230310XXXXX0 |
| 24 | GUTHIKONDA ABHIRAM | 230310180674 |
| 26 | SOHAM DAS | 230310332864 (DLP) |
| 27 | PALURI GNANA KOUSIK REDDY | 230310129610 |
| 28 | RAMESH SURYA THEJA | 230310127660 |
| 34 | MAYANK SONI | 230310210909 (DLP) |
| 39 | APURVA SAMOTA | 230310376645 (DLP) |
| 42 | N DHARMA TEJA REDDY | 230310542321 |
| 43 | D VENKATA YUGESH | 230310434666 |
| 44 | THOTA RITHVIK | 230310331093 |
| 47 | NADELLA MOHITH SAI | 230310079263 |
| 51 | A LEKHASREE | 230310143426 |
| 53 | A KOMMAJOSYULA | 230310157626 |
| 63 | MALPANI TUSHAR | 230310246220 |
| 68 | M DATHA RISHYANTH | 230310691307 |
| 70 | MIRYALA AVINASH KUMAR | 230310560186 |
| 74 | SHAIK SAHIL CHANDA | 230310121837 |
| 77 | D P NADHA REDDY | 230310072859 |
| 78 | M PRANATHI SREEJA | 230310108777 |
| 83 | A MANOJ KUMAR | 230310506920 |
| 86 | M SREEKANTH | 230310176875 |
| 88 | GUNDA SUSHANTH | 230310281475 |
| 97 | P PRAMOD KUMAR REDDY | 230310182687 |
| 99 | D LATHIK ABHINAY | 230310333578 |

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 29 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 149 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 91 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 653 ర్యాంకులు
JEE-MAIN 2023 లో JEE-ADVANCEDకి అర్హత సాధించిన ర్యాంకులు 18736

Scan the QR code for offer on JEE Main & JEE Advanced Courses

www.srichaitanya.net | Ph: 040 660 60606

కర్ణాటక ఎన్నికలపై ఇప్పటి వరకు పెద్దగా మాట్లాడని బీఆర్ఎస్ జెడిఎస్‌కు మద్దతుగా విస్తృతప్రచారం చేయనున్నట్లు తెలుస్తోంది. తమ జెడిఎస్ పార్టీతరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోపాల్గొనాలని కర్ణాటకమాజీ ముఖ్యమంత్రి, జెడిఎస్ అధినేత కుమారస్వామి సిఎంకెసిఆర్‌కు ఫోన్‌చేసి ఆహ్వానించారని సమాచారం. రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాయచూర్, గుల్బర్గా, బీదర్, గంగావతి, కొప్పళ్‌తో సహా తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్నజిల్లాలు, నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల బహిరంగసభల్లో కుమారస్వామితో కలిసివేదిక పంచుకోవాలని కెసిఆర్ ప్రణాళికను సిద్ధంచేసినట్లు సమాచారం. కర్ణాటక - తెలంగాణసరిహద్దుల్లో నివసించే తెలుగు ఓటర్లను జెడిఎస్ వైపుమళ్లించేందుకు బిఆర్ఎస్ ఈవ్యూహం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో అమలుచేస్తున్న రైతుబంధు, రైతు భీమా, 24గంటల ఉచిత కరెంట్‌వంటి పథకాలను అమలు చేస్తామంటూ కర్ణాటకలో జెడిఎస్ ప్రచారంచేస్తోంది. 2018లో జరిగినఎన్నికల్లో కర్ణాటక-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో దక్షిణ బీదర్, గుర్మిత్‌కల్, మాన్వి, సింధనూర్ సహా నాలుగు నియోజకవర్గాల్లో కుమారస్వామిపార్టీ విజయం సాధించింది. వీటితో పాటు బిఆర్ఎస్ మద్దతుతో మరిన్నినియోజకవర్గాల్లో కూడా గెలవాలనే వ్యూహంతో ముందుకెళ్తోంది. కర్ణాటకలోని బీదర్, బళ్లారి, రాయిచూర్, కొప్పళ్, గంగావతి, యాదగిరి, కలబుర్గి, చిక్కబళ్లాపూర్, బాగేపల్లి, గౌరిబిదనూరు, కోలార్, చింతామణి జిల్లాలు తెలంగాణతో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ ప్రాంతాల్లో కెసిఆర్ ప్రచారం చేయిస్తే లాభదాయకమని జెడిఎస్ వ్యూహకర్త రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బిఆర్ఎస్‌పార్టీవిస్తరణ వ్యూహంలో భాగంగా తెలంగాణ సరిహద్దుల్లోని కళ్యాణ కర్ణాటకలోని కొన్ని జిల్లాలపై గులాబీ పార్టీకి కొంత పట్టున్న నేపథ్యంలో జెడిఎస్-బిఆర్ఎస్‌ల దోస్తీఏమేరకు ఫలితాలనిస్తుందో మే13న తేలిపోనుంది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో పోటీచేసేందుకు బిఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే జెడిఎస్‌తో మంచిసంబంధాలు కొనసాగిస్తోంది.

# కర్ణాటకలో తెలుగు ప్రజల ఓటే శాసనం

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సరిహద్దులు పంచుకుంటున్న కర్ణాటకలో తెలుగువారి ప్రభావం అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానుంది. అనేక ప్రాంతాల్లో గెలుపు ఓటములను తెలుగువారు నిర్దేశించనున్నారు. పలేట్టుగా కర్ణాటకలోని తెలుగు ఓటర్లలో చైతన్యం పెరిగింది. కర్ణాటక కేబినెట్ లోనూ తెలుగు నేతలకు ప్రాధాన్యమివ్వటంతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కన్నడ రాజకీయాల్లో తెలుగువాళ్ల భాగస్వామ్యం పెరుగుతోంది. వ్యవసాయం, ఐటీ ఉద్యోగులు, స్థిరాస్తి వ్యాపారం, ఉన్నత విద్య, ఉద్యోగాల నిమిత్తం కర్ణాటకలో స్థిరపడిన తెలుగువారు గణనీయంగా ఉన్నారు. సంఖ్యాపరంగా 12జిల్లాల్లో తెలుగుప్రజలు ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి బళ్లారి, కోలారు, బెంగళూరు గ్రామీణ, బెంగళూరు నగరం, రాయచూరు, కొప్పళ, తుమకూరు, చిత్రదుర్గ, చిక్కబళ్లపుర, యాదగిరి, బీదర్, కలబురగి జిల్లాల్లోని నియోజకవర్గాల్లో తెలుగువారి సంఖ్య స్థానికుల కంటే ఎక్కువ. సాధారణంగా అయితే కర్ణాటకలో లింగాయత్, ఒక్కలిగ, ఎస్సీ, ఎస్టీలు, పార్టీల ప్రణాళికలు, ప్రాంతాల అభివృద్ధి, ప్రస్తుత పాలన వంటి అంశాలు ఎన్నికల్లో ఫలితాలను నిర్దేశిస్తుంటాయి. కానీ ఈ 12 జిల్లాల్లో తెలుగు వారు కీలకంగా మారుతుంటారు. ఎన్నికలు పోటాపోటీగా సాగే ప్రతిసారీ గెలుపు ఓటములను వెయ్యినుంచి ఐదువేల ఓట్లు శాసిస్తుంటాయి. కర్ణాటకలోని మొత్తం 224 నియోజకవర్గాల్లో దాదాపుగా ప్రతిసారి కనీసం 17శాతం సీట్లయినా ఇలాంటి స్వల్ప తేడాలతో ఉంటున్నాయి. 2008లో 30 స్థానాల్లో ఐదువేల కంటే తక్కువ, 34 స్థానాల్లో వెయ్యి ఓట్ల కంటే తక్కువ తేడాతో అభ్యర్థులు గెలిచారు. 2013లో 49 స్థానాల్లో 2018లో 52 స్థానాల్లో ఐదు వేల ఎంతకంటే తక్కువ ఓట్ల మెజారిటీతో అభ్యర్థులు విజయం సాధించారు. ఇలాంటి సందర్భాల్లో తెలుగు ఓటర్ల పాత్రకీలకం కాబోతోంది. ఈసారి ఎన్నికల్లోనూ తక్కువ ఓట్ల ఆధిక్యం నమోదయ్యే స్థానాల సంఖ్య 50కి పైగా ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయి. అందుకే అభ్యర్థులు తెలుగుఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కర్ణాటకలోని తెలుగు ఓటర్ల నాడిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు కొంత మేరకు ప్రభావితం చేస్తున్నాయి. 2018 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీయే నుంచి బయటకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ నెరవేర్చలేదని చంద్రబాబు బహిరంగంగా విమర్శించటంతో టిడిపిని అభిమానించే కర్ణాటక తెలుగు ప్రజలు సహజంగానే బిజెపి పట్ల వ్యతిరేకత చూపారు. 2018 ఎన్నికల్లో తెలుగు ఓటర్లు ఎక్కువగా ఉన్న ఉమ్మడి బళ్లారి, కొప్పళ, రాయచూరు, కోలారు, చిక్కబళ్లాపుర, బెంగుళూరు నగరం, బెంగుళూరు గ్రామీణల్లో మొత్తం 64 స్థానాలకుగానూ బిజెపి కేవలం 20 చోట్ల గెలవటం గమనార్హం.




ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా అక్కడ గెలిచిన పార్టీ ప్రభావం ఉండనుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి తిరిగి గెలిస్తే, తెలంగాణలో ఆ ఫలితాల ప్రభావం తీవ్రంగా ఉండనుంది. దక్షిణ భారత్‌లో పెద్ద ఎత్తున అడుగు పెట్టేందుకు యత్నిస్తున్న బిజెపి అధిష్ఠానం గురి కర్ణాటక తర్వాత రెండో రాష్ట్రంగా తెలంగాణ మీదనే పెట్టనుంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కోసం ఆ పార్టీ నేతలకు శాయశక్తులా పని చేసే మనోధైర్యం పెరుగుతోంది. బిజెపి నేతలు కుంగిపోయే అవకాశం ఉంటుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌తో పాటు స్థానిక పార్టీలు సైతం కర్ణాటక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న అధికారాన్ని నిలబెట్టుకోవాలని కమలం పార్టీ చూస్తుండగా, గతంలో కోల్పోయిన అధికారాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని కాంగ్రెస్, జెడీఎస్‌లు ఉవ్విళ్లూరుతున్నాయి. కాగా, రాజకీయ చరిత్రను పరిశీలిస్తే 1985 తర్వాత అక్కడ జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీలు కూడా వరుసగా రెండుసార్లు గెలిచింది లేదు. అక్కడ జరిగిన తొలి ఆరుఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, అనంతరం జరిగిన రెండు ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొందింది. తర్వాత నుంచి ఏ పార్టీ కూడా వరుసగా రెండు సార్లు రాష్ట్రంలో స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఇప్పుడు ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి చరిత్ర సృష్టించాలని బిజెపి యోచిస్తోంది. కర్ణాటక రాష్ట్రంలో అధికార పార్టీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం మూడు దశాబ్దాలుగా జరుగుతోంది. అక్కడి ఓటర్లు ప్రభుత్వాలను మార్చడం, వేరు వేరు పార్టీలకు ఓటు వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వారి నాడి పట్టడం కోసం అన్ని పార్టీలకు సవాలుగా మారింది. మొదటి అసెంబ్లీఎన్నికల నుంచి మరో అసెంబ్లీ ఎన్నికలవరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసింది. తర్వాత 7,8వ ఎన్నికల్లో జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంత రం జరిగిన 9వ ఎన్నికల్లో మళ్లీకాంగ్రెస్ అధికారాన్ని చేపట్టిం ది. పదోసారి జరిగిన ఎన్నికల్లో జనతాదళ్ విజయం సాధించగా, 11వ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాని తిరిగి చేపట్టింది. 12సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఒకసారి కాంగ్రెస్-జెడిఎస్, మరోసారి బిజెపి- జెడిఎస్‌కూటములు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. తర్వాత జరిగిన 13వ అసెంబ్లీఎన్నికల్లో తొలిసారి బిజెపిపార్టీ విజయం సాధించింది. అనంతరం 14వ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 15వ అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి అస్థిరత ఏర్పడటం వల్ల కాంగ్రెస్-జెడిఎస్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. కొంత కాలం తర్వాత అది కూలిపోయి బిజెపి అధికారంలోకి వచ్చింది. కర్ణాటకలో 16వ అసెంబ్లీ ఎన్నికలు మే 10న జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఫలితాలు అదే నెల 13న వెల్లడించనున్నాయి. అక్కడ మొత్తం 224 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మే 8వ తేదీ సాయంత్రం ప్రచారానికి తెరపడనుంది. కాగా, వివిధ పార్టీలకు చెందిన తెలుగురాష్ట్రాల నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధిష్ఠానాల ఆదేశాల మేరకు అక్కడే మకాంవేసి ప్రచారహోరు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి కాంగ్రెస్, బిజెపి నేతలు అక్కడే తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సీతక్క, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఆదివాసీ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్‌లు తదితరులు కర్ణాటకలో ప్రచారం చేస్తున్నారు. బెంగుళూరు పరిశీలకుడిగా రఘువీరారెడ్డి, మరో ప్రాంతానికి మాజీ మంత్రి శైలజానాథ్‌ను నియమించారు. వీరిద్దరూ కర్టాటక సరిహద్దు రాష్ట్రమైన అనంతపురం జిల్లాకు చెందినవారు కర్ణాటకలో విస్తృత పరిచయాలు ఉన్నాయి. కర్ణాటక పీసీసీ చీఫ్ శివకుమార్‌తో రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన కర్ణాటకలో సిఎం అయితే ఇక్కడ తెలంగాణలో ఎలక్షన్ సింపుల్‌గా చేసుకోవచ్చని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. కర్ణాటకలో ఏ పార్టీ గెలిస్తే ఇక్కడ ఆ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా యాక్టివ్ పార్ట్ తీసుకోవాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీకి కర్ణాటక ఎన్నికలు అత్యంత కీలకం. అక్కడ అధికారాన్ని నిలబెట్టుకుంటే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అవుతుంది. అక్కడ అధికారాన్ని పోగొట్టుకుంటే మొదటికే మోసం వస్తుంది. అందుకే తెలం గాణ బిజెపి నేతలు కూడా కర్ణాటకలో తమ పార్టీ అభ్యర్థులు గెలవడానికి తమ వంతు ప్రచార సాయం చేయడానికి బెంగుళూరు వెడుతున్నారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కర్ణాటకలో ప్రస్తుతం ప్రచారం చేస్తున్నారు. తాజాగా అక్కడ కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా జోరుగా ప్రచారం చేశారు. ప్రస్తుతం అక్కడ ప్రధాని నరేంద్ర మోడీ ప్రచారంలో బిజీగా ఉన్నారు. ●

# సరిహద్దు శాంతి..

అసోం

**ఎ.వి.వి ప్రసాద్**

అయిదు దశాబ్దాల కల మొత్తానికి ఫలించింది. ఈశాన్యంలో శాంతి గతవారం కొత్త చిగురుతొడిగింది. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ మధ్య రావణకాష్ఠంలా రగులుతున్న సరిహద్దు సమస్య పరిష్కారం కనుగొనడంతో ఉభయ రాష్ట్రాల పాలనా యంత్రాంగాలేకాక ప్రజలు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, అరుణాచల్ సిఎం పెమాఖండు వివాద పరిష్కార ఒప్పందంపై సంతకాలు చేయడంతో అటు కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి తొలగినట్లయింది. నిజానికి ఈ వివాదం గత 50యేళ్లుగా సృష్టిస్తున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అవిభక్త అసోంలో ఉన్నప్పుడు ప్రజలకు గల సౌకర్యాలలో మార్పురావడంతో దాదాపు 123 గ్రామాల ప్రజలకు కొత్త సమస్యలు తలెత్తాయి. అరుణాచల్ ఏర్పడిన తరువాత నుంచి తమ సమస్యలు పరిష్కరించవలసిందిగా వారు కేంద్రాన్ని కోరుతూనేఉన్నారు. అయితే వారికల ఫలించే సమయం ఇప్పటికి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల నడుమ 804 కి.మీ సరిహద్దు ఉంది. అరుణాచల్ ఏర్పడిన తర్వాత కొంత కాలం సజావుగానే సాగినా, క్రమంగా వివాదం ముదిరి ఆ రెండు రాష్ట్రాలతోపాటు, కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి మొదలయింది. ఉమ్మడి రాష్ట్రంలో కలిసి మెలిసి ఉన్నవారిమధ్య వైషమ్యాలు మొదలయ్యాయి. భూముల ఆక్రమణ ప్రధాన సమస్యగా మారింది. ఇక్కడి వారు అక్కడి భూములను, అక్కడి వారు ఇక్కడి భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఇది వివాదంగా పరిణమించడమేగాక, కొన్ని సందర్భాలలో హింసకు కూడా దారితీసింది. 1989 నుంచి ఈ సరిహద్దు వివాదం సుప్రీంకోర్టులో కూడా నలుగుతోంది. బ్రిటిష్ హయాంలో కొండ ప్రాంతాలు మైదాన ప్రాంతాల మధ్య సరిహద్దుల నిర్ణయానికి పాటించిన విధానాలే తరువాత కూడా కొనసాగడంతో, కొత్త రాష్ట్రాలేర్పడినప్పుడు అవే సమస్యగా మారాయి. స్వాతంత్ర్యం రావడానికి ముందు ఏర్పడిన ఈశాన్య ప్రాంత సరిహద్దు సంస్థ అసోం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొనసాగింది.

1972లో అసోంను విభజించి అరుణాచల్ ఏర్పాటు చేసిన తర్వాత అది 1987వరకు కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంది. ఎన్నో ఆందోళనలు జరిగిన తర్వాత గానీ అరుణాచల్‌కు రాష్ట్రప్రతిపత్తి ఏర్పడలేదు. దాదాపు 3000 చ.కిమీ భూమి అరుణాచల్ ప్రాంతం నుంచి అసోంకు బదలీ చేశారనీ, సరిహద్దు వివాదం ముదరడానికి అదికూడా ఒక కారణమైందనీ అంటారు. తమ నుంచి బదలీ చేసిన ఆ ప్రాంతానికి తాము అనుమతించలేదనీ, చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతం చేశారనీ అరుణాచల్ అనేక సార్లు పేర్కొంది. అరుణాచల్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఏర్పడిన తర్వాత ఈ సమస్య పరిష్కారం కోసం ఒక త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేశారు. ఈకమిటీ పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినా, ఎక్కడి వివాదం అక్కడే కొనసాగింది గాని ఎటువంటి పరిష్కారం లభించలేదు. అరుణాచల్‌ప్రదేశ్ 'ఆక్రమణలు' జరుపుతోందంటూ 1989లో అసోం సుప్రీంకోర్టు గడపతొక్కింది. అది మొదలు వివాదం మరింత జటిలమై పలుసందర్భాలలో హింసాకాండకు కూడా దారితీసింది. కోర్టులో కూడా వివాదానికి పరిష్కారం లభించే సూచనలు కనిపించకపోవడంతో, కోర్టువెలుపల పరిష్కారానికి చర్చలు జరపవలసిందిగా నరేంద్రమోడీ ప్రభుత్వం సూచించింది. దాని వెనుక సూత్రధారి అమిత్‌షాయే అంటారు. షా చొరవతోనే ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు గత రెండేళ్లుగా మూడు పర్యాయాలు చర్చలు జరిపారు. గత సంవత్సరం జూలైలో ఉభయ రాష్ట్రాలు ఒక తాత్కాలిక ఒప్పందంపై సంతకాలుచేశాయి. దాని ప్రకారం అంతా సవ్యంగా జరిగితే తుది ఒప్పందం చేసుకోవాలనికూడా నిర్ణయించాయి. దాని ప్రకారం వివాదాస్పద గ్రామాల సంఖ్యను 123నుంచి 86కు తగ్గించుకోవాలి. కేబినెట్ మినిస్టర్ల నాయకత్వంలో 12కమిటీలను ఏర్పాటుచేసుకొని వివాద పరిష్కారానికి దారులువెతకాలి. ఆ ప్రకారమే కమిటీలు ఏర్పాటయ్యాయి. రెండు రాష్ట్రాల చారిత్రక దృక్పథం, జాతి సారూప్యతలను దృష్టిలో ఉంచుకొని అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలను అసోంలోకి బదలీ చేయడంవల్ల ఏర్పడే కొత్త సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ కొన్ని సూచనలుచేసింది. అసోంనుంచి కూడా కొన్నిభూభాగాలను అరుణాచల్‌కు బదలీ చేయాలని కమిటీ చేసిన సిఫారసు విషయంలో కొంత కాలంనుంచి స్తబ్ధత ఏర్పడినా, అమిత్‌షా చొరవతో అదికూడా ఇప్పుడు పరిష్కారమైనట్లే కనిపిస్తోంది. 123 గ్రామాలలో 71 గ్రామాలు పూర్తిగా పరిష్కారమైనా, దాదాపు 50గ్రామాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది. 10 గ్రామాలు అసోంలోనే కొనసాగాలనీ, 60 గ్రామాలను అరుణాచల్‌లో చేర్చవచ్చునీ చివరికి ఒక అంగీకారానికి వచ్చారు. మిగిలిన51గ్రామాలలో 49గ్రామాల సరిహద్దులను ప్రాంతీయ కమిటీలు రెండు, మూడు నెలలోగా పరిష్కరించాలనీ, ఓమూడు గ్రామాలను మాత్రం ఆరునెలల్లో పరిష్కరించాలనీ తాజాగా కుదిరిన ఒప్పందంలో పేర్కొన్నారు. గతవారం కుదిరిన ఒప్పందమే ఆఖరిదని కూడా చెప్పవచ్చు. అసోంకు అరుణాచల్‌తో ఉన్నట్లుగానే మిజోరం, నాగాలాండ్‌తోకూడా సరిహద్దు సమస్యలు ఉన్నాయి. అవికూడా ఇదేవిధంగా పరిష్కామైతే ఈశాన్యంమొత్తం శాంతివనంగా మారుతుంది. మిజోరం రాష్ట్రంగా ఏర్పడడానికి ముందు అసోంలో ఒకజిల్లాగా ఉండేది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడక్కడా అరుణాచల్ తరహాలోనే సరిహద్దు సమస్యలు మొదలయ్యాయి. అసోం సిఎం శర్మకూడా అరుణాచల్‌తో పరిష్కారమైనట్లుగా మిజోతోకూడా పరిష్కారం కావాలనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దానితోపాటు నాగా సమస్య కూడా పరిష్కారం కాగలదనే ఆశిద్దాం. మేఘాలయతో కూడా కొన్ని సరిహద్దు సమస్యలున్నాయి. వాటిని కూడా ఇదే తరహాలో పరిష్కరించుకోవలసి ఉంది. ●


హిమంత బిశ్వశర్మ

# అధ్యక్ష ఎన్నికలకు 'ట్రంప్' తీరే వేరు..!

అమెరికా

**గన్ని మోహన్**

ఆయన ఏ వ్యాఖ్యలుచేసినా సంచలనమే. ఆయన చేసే చేష్టలు, పలికే వ్యాఖ్యలు..సొంతపార్టీని సైతం ఇరుకున పెడుతుంటాయి. నిత్యం వివాదాలబాటన నడుస్తూ తరచూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలను ఎదుర్కొనే ఆ రాజకీయ వేత్త ఎవరోకాదు. అగ్రరాజ్యం అమెరికాకు గత అధ్యక్షుడుగా పనిచేసినవారే. ఇపుడు తనంతతాను 2024 అధ్యక్షఎన్నికలకు అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారాన్నికూడా షురూచేసేసారు. అంతేకాకుండా ప్రత్యర్థి ప్రచారం ప్రారంభించిన ఘట్టంపై అప్పుడే జోకులు పేల్చడం కూడా ప్రారంభించారు. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అమెరికాకు అధ్యక్షుడుగా పనిచేసిన సంగతి తెలిసిందే. పనిచేసిన తొలినాళ్లనుంచే ఆయన వివాదాలతో సవారీచేసారు. అఫ్ఘాన్‌నుంచి సేనల తరలింపునుంచి ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, ఆఫ్ఘన్‌లో తాలిబన్లపట్ల అనుసరించిన వైఖరి, ఐసిస ఉగ్రవాదంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాల్లోనే నడిచాయి. ఇపుడు తాజాగా అధ్యక్ష బరిలోకి దిగిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రత్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచార భేరిని వెక్కిరిస్తుండటం విశేషం. వాస్తవానికి జోబైడెన్‌కు తాను మాట్లాడాల్సింది మరిచిపోయి మరికొన్ని అంశాలనుప్రస్తావిస్తూ చేసిన ప్రసంగ సందర్భాలు కొన్ని ఉన్నాయి. మనకబారిన బైడెన్ కంటిచూపును కూడా ట్రంప్ వెక్కిరింతకు సాధనంగా వాడుకున్నారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఈ రిపబ్లికన్ నాయకుడు బైడెన్ మాట్లాడుతున్నట్లే అచ్చుగుద్దినట్లు మాట్లాడుతూ హేళనచేయడం, ఆపై తనప్రసంగం మధ్యలో బైడెన్ మాట్లాడాల్సింది మరిచిపోయినట్లు నటించి తర్వాత స్టేజి దిగేందుకు ఎటువెళ్లాలో తెలియక తికమకపడుతున్నట్లు కనిపించి తన మద్దతుదారులకు కనువిందుచేసారు. చివరకు ఎడమవైపు చేయి చూపిస్తూ అటువైపు మెల్లగా అడుగులో అడుగువేస్తూ ట్రంప్ నడవడం బైడెన్‌ను గుర్తుకు తెచ్చింది. ప్రచారసభల్లో ఇపుడు తొలి పర్వంగా ట్రంప్ బైడెన్‌ను హేళన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ సందర్భం గుర్తుకు తెస్తోంది. వారం రోజుల క్రితమే బైడెన్ అధ్యక్షపదవికి తనను బలపరచాలంటూ ప్రతిపాదనలు తెచ్చారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఇద్దరూ పాల్గొన్న ఈవిడియో అమెరికా మొత్తం ప్రసారమైన సంగతి తెలిసిందే. 80ఏళ్లకుపైబడిన బైడెన్ రెండోసారి ఎన్నికకు ప్రచారాన్ని షురూచేసారు. ఒక ప్రీప్యాకేజి విడియో విడుదలచసారని, ప్రత్యక్షంగా పాల్గొనే సత్తాబైడెన్‌కు ఉండదని, ఆయనకు మతిమరుపు ఎక్కువైందని ట్రంప్ తనప్రసంగంలో హైలైట్ చేస్తూ చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాదిజరిగే అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లపరంగా ట్రంప్ అధ్యక్షరేసులో ముందున్నారు. ఆయనతోపాటు మరో అభ్యర్థిరాన్‌డే శాంటిస్ రెండోస్థానంలో ఉన్నారు. అధ్యక్ష రేసులో ఉన్న ట్రంప్ ఇప్పటికే పలు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. మాజీ పోర్న్‌స్టార్ వివాదం నుంచి బయటపడగలిగానని భావిస్తున్న ట్రంప్ తాజాగా ఒక డిపార్టుమెంటల్‌స్టోర్ లోతనపై అత్యాచారంచేసాడని ఒక మోడల్ ఆరోపించింది. అంతేకాకుండా నూయార్క్ కోర్టుల్లో తన వాణిజ్యలావాదేవీలకు సంబంధించి తప్పుడు లెక్కలుచూపించి పలు పన్నురాయితీలు అంచనాలకు మించి పొందారన్న వివాదాలు కూడా ఆయన్ను వెంటాడుతున్నాయి. అలాగే అమెరికా క్యాపిటల్‌భవనంపై దాడి కేసులో విచారణ, నల్లజాతీయునిపైదాడి ఆపై మృతి కేసులో వెల్లువెత్తిన నిరసనలు, మెక్సికో సరిహద్దు వివాదాలు ఇలా ట్రంప్ హయాంలో వివాదాస్పదంగా మారాయి. మాజీ పోర్న్‌స్టార్‌తో కలయిక బైటకు రాకుండా ఆమెకు సొమ్ములిచ్చారన్న అభియోగాలు కూడా ఆయనకు కొంత ప్రతికూలం అయ్యాయి. చివరకు న్యాయస్థానానికి హాజరై న్యాయమూర్తిముందు లొంగిపోవాల్సిన పరిస్థితులను కూడా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఎదుర్కొన్నారు. అమెరికా చరిత్రలో సాక్షాత్తూ ఒక మాజీ అధ్యక్షుడు కోర్టులో లొంగిపోయిన చరిత్ర ఒక్క ట్రంప్‌కే దక్కిందన్న విమర్శలు కూడా ఆయన ఎదుర్కొన్నారు. ఎన్ని వివాదాలు వెంటాడినా రిపబ్లికన్ అభ్యర్థిగా తనకే ఛాన్స్ ఎక్కువ అని చెపుతూ ట్రంప్ తన ప్రచారం షురూచేసేసారు. అక్రమవలసలు, మూడో ప్రపంచయుద్ధాన్ని నిరోధించే ఏకైకఅభ్యర్థిని తానేనని, బైడెన్ హయాంలో ప్రపంచానికి అమెరికాను డంపింగ్ యార్డ్‌గా మార్చివేసారని ఆరోపణలుచేస్తూ వచ్చారు. బైడెన్‌పాలనపై ధనుమాడిన ట్రంప్ అమెరికాను తెలివి తక్కువ నేతలు పాలిస్తున్నారని ఎద్దేవాచేస్తున్నారు. మరోవైపు బైడెన్ ఇటీవలి తనప్రసంగాల్లో సందర్భాలు మరిచిపోవడం, వయోభారం వంటివి ఆయనకు రెండోసారి ఛాన్స్ తెచ్చిపెట్టడం కొంత కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. 38 శాతం మంది డెమొక్రాట్లు బైడెన్‌కు మద్దతుగా చెపుతుంటే 57శాతంమంది మరో శక్తివంతమైనఅభ్యర్థిని నిర్ణయించాలని చెపుతున్నారు. మొదటి హయంపై నిర్వహించిన సర్వేలో ట్రంప్‌కు 70శాతం రిపబ్లికన్ పార్టీమద్దతు లభిస్తే డెమొక్రాట్లపరంగా జో బైడెన్‌కు 50శాతం మద్దతు లభించినట్లు తెలుస్తోంది. అయినాకూడా బైడెన్ వ్యవహారశైలిపై ఇపుడు ప్రపంచ దేశాల్లో ఎంతమాత్రం వ్యతిరేకతలేదు. అగ్రరాజ్యాల పరంగా ఇప్పటికీ డెమొక్రాట్ల పాలన తీరును ఎక్కడా వేలెత్తిచూపించేంతగా లేకపోవడంతోబైడెన్‌కు మరోసారి అధ్యక్ష అభ్యర్థిగా ఛాన్స్‌లభించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఏది ఎలా ఉన్నా ట్రంప్ తనచేష్టలు, వ్యాఖ్యలతో ప్రజల్లోకి వెళ్లి తన ఓటుబ్యాంకును పెంచుకోవాలని భావిస్తున్న ధోరణి తిరిగితిరిగి ఆయనకే చేటు తెచ్చేదిగాపరిణమిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రిపబ్లికన్ అభ్యర్థిగా తానుసాధించిన విజయాలను చెప్పుకోవడంమాని ప్రత్యర్థిని హేళనచేస్తూ మాట్లాడినంతమాత్రాన అధ్యక్ష ఎన్నికల్లో తనకే ఓట్లు పడతాయని భావించడం భ్రమ మాత్రమేనని సొంతపార్టీ నేతలే వ్యాఖ్యలుచేయడం ట్రంప్‌కు ప్రతికూల అంశంగానే భావించాలి. ●


డొనాల్డ్ ట్రంప్

# తెలుగు కవితను భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ


డా.దేవులపల్లి పద్మజ

సాహితీ సంద్రంలో శ్రీశ్రీ, గాలి యొసగెడు క్రొత్త రెక్కలు ధరించి, అతినిరాఘాతముగా విహాయసపదాల నెరుక వదరాని యెచటకో ఎగసిపోదు అనే ప్రకృతి వర్ణన భావ కవితా విహాయసమే. గాలి క్రొత్త రెక్కలు ధరించుట అనే నూతన పదప్రయోగంతో అభ్యుదయ కవిగా నూతన ఒరవడి సృష్టించిన శ్రీశ్రీ ఆధునిక యుగకర్తగా శ్రీశ్రీ సాహిత్యంలో జనజీవన పదప్రయోగాల్లో ఇబ్బడిముబ్బడిగా ఉపయోగించి యువతకు కర్తవ్యబోధ చేసిన గేయ రచయిత. సాహిత్యం ప్రజల కోసమే అనే లక్ష్యం విద్యాగంధం లేని, కార్మిక, కర్షక, కూలి ప్రజల కోసం హరికథ, బుర్రకథ, వీధికథలు, భాగవతములు, గొల్లసుద్దులు, జంగమకథలు, జముకుల కథలు మొదలైన ప్రక్రియల ద్వారా సాహిత్యంలో ప్రజాజీవితానికి ప్రజలను ఉత్తేజపరిచారు. దీని ద్వారా సాహిత్యంతో ప్రజాజీవితానికి గల అవినాభావ సంబంధాన్ని తెలియచేశారు. శ్రీశ్రీలో ప్రపంచాన్ని అవగాహన చేసుకున్న మార్క్సిస్టు భావాలు ఎక్కువ. రచనతో విప్లవాత్మక ధోరణి ప్రవేశపెట్టినవాడు అభ్యుదయ కవిత్వంలో ఈనాడే నరజాతికి పరివర్తన శుభసమయం అభ్యుదయం అని ఎలుగెత్తి చాటాడు. ఆకలి, పేదరికం నిర్మూలనకు కృషి చేయవలసిన పద్ధతులను తన రచనలలో వివరించారు. మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేశారు. హేతువాద దృష్టికి ప్రాధాన్యతనిచ్చి స్పష్టమైన అవగాహనకు, విస్పష్టమైన జీవనానికి పునాదులు వేశారు. ప్రజలను సంఘటితపరుస్తూ వాక్స్వాతంత్ర్యాన్ని రచనా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు రూపొందించారు. చారిత్రక నేపథ్యం దాటి వాస్తవిక విధానానికి వస్తే అభ్యుదయ కవితా వికాసానికి ఆరంభం నుంచే వాస్తవిక దృక్పథం కనిపిస్తుంది. అంటే ఇది భావకవిత్వంపై చేసిన తిరుగుబాటుగా వర్ణించవచ్చును. ఊహాలోకాల విహారానంతరం మానవుణ్ణి భూమి మీదకి దించినదీ కవిత్వం. పైగా సామాన్య జనజీవితంలో కవితాస్పందన కలిగించిన అభ్యుదయ కవిత్వం, అవగాహనతోపాటు అందుబాటైన కవిత్వంగా పరిణతి చెందిన ప్రక్రియగా భావించవచ్చును. ఇటువంటి ప్రయోగాలకు ఆద్యులైన వారిలో శ్రీశ్రీ ఒకరు. ప్రారంభంలో చందశ్శాస్త్రాన్ని నేర్చిన శ్రీశ్రీ కందాలు అందంగానే చెప్పాడు. సంప్రదాయ కావ్యాలు స్పష్టంగా చదివి అవగాహన చేసుకొన్నాడు. వెంగట పార్వతీశ కవుల ప్రభావంతో సంప్రదాయ పద్యాలు రచించారు. అనంతరం అపరాధ పరిశోధక నవలలు రచించాడు. పురిపండా అప్పలస్వామి, కాటూరి నరసింగరావు, వడ్డాది సీతారామాంజనేయులు, నారాయణబాబు లాంటి మహామహులతో కలిసి కవితా వ్యాసంగం విశాఖపట్టణంలో నిర్వహించేవారు. తొలినాళ్లల్లో శ్రీశ్రీపై సంప్రదాయ ముద్ర ఉందనడానికి హేతువుగా ప్రభవలోని కవితా ఖండికలే ఆధారం. భావ కవిత్వ ధోరణికి సంబంధించిన ఈ కవితా ఖండికల్లో ప్రకృతి గీతాల్లోని స్వేచ్ఛా ప్రియత్వం, మేఘశకల వర్ణనం, రజనీముద్ర, ప్రకృతి వర్ణనం, మృత్యు ప్రబోదం కనిపిస్తాయి. ప్రణయానికి సంబంధించి అభిసారిక, వియోగశాంతి, నిరీక్షణ మొదలైన ఖండికలున్నాయి. ఇతరమైన వాటిల్లో తాండవ శివుని ప్రళయనర్తనం, అంతిమ యాత్ర అనుతాత్విక గేయం, మతస్వీకృతి అనే లఘు కథాకావ్యం ఉన్నాయి. ఈ శీర్షికలను బట్టి చూస్తే అన్నీ భావకవితా శాఖకు సంబంధించినవిగానే తోస్తాయి. మహాప్రస్థానం ఆవిర్భావానికి కాస్తయించుమించుగా భారతదేశంలో స్వాతంత్ర్యాభిలాష పెరిగింది. కవితాపరంగా చూస్తే భావకవిత్వంపై తిరుగుబాటుగా అభ్యుదయ కవిత్వం వచ్చింది. 1929లో సుప్తాస్థికలు అనే గీతం శ్రీశ్రీ రచించారు. ఆధునిక భావాలు కలిగిన ఈ గీతం చందోబందోబస్తులను విదిలించుకుని అభ్యుదయ కవితకు అంకురార్పణ గావించినదని చెప్పవచ్చును. 1934లో రచించిన ఆకాశదీపం అనే వచన కవిత తొలివ్యవహారిక వచన కవితగాపేర్కొనవచ్చును. ఇది 1934 డిసెంబరు భారతిలో అచ్చయింది. పీడించేవాళ్లు, పీడించబడేవాళ్లు, బూర్జువాలు, పేదలు, భూస్వాములు, రైతు కూలీలున్న ఈ సమాజం ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతలకు గురవుతూ వచ్చింది. ప్రజాచైతన్యం రావడంతో జమీందారీ వ్యతిరేకోద్యమం కూడా ఏర్పడినది. ఇది ప్రజాచైతన్య ఉద్యమ కాలమనే పేర్కొనవచ్చును. ఈ కాలంలో వెలువడినదే మహాప్రస్థాన గేయం. ఇరవయ్యో శతాబ్దంలో తెలుగుసాహిత్యాన్ని శాసిస్తూ, సంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరిస్తూ అభ్యుదయ భావాలతో ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచిపోయారు. ఇది శ్రీశ్రీగారి కవితా ప్రస్థానంలో మైలురాయి. ఇందులో వాస్తవిక దృక్పథంతో రచించిన గేయాలెన్నో ఉన్నాయి. ఫ్రెంచి వారి జాతీయగీతం, హారేంద్రనాథ ఛటోపాధ్యాయ రచించిన'షురుహువా హైజంగ్' అనే గీతం, నజ్రుల్ ఇస్లాం విప్లవ గీతాలు వంటివి మహాప్రస్థానం రచనకు దోహదపడినాయి. ప్రపంచ కవుల అధ్యయనంలో లామర్టెయ్యెలా, ఇంటర్నేషనల్ బరస్‌న కవి రచించిన బెన్నాక్‌బరస్, అలెగ్జాండర్ బ్లాక్ రచించిన ది 'ట్వెల్వ్' ఎడ్గార్ అలెన్‌పో రచించిన గీతాలు మొదలైన వారితోపాటు కవి కొండల వెంకటరావు రచించిన శివరాత్రిప్రభ, గురజాడ ముత్యాల సరాలు, వేమన ఆటవెలదులు బరంపురం నవ్యసాహితీ పరిషత్తులో శిష్ట్లా చదివిన మారో మారో అనే గీతం, శంకర భగవత్పాదుల భజగోవింద శ్లోకాలు, జయదేవుని గీత గోవిదం, ద సీ, ద స్మైలింగ్ సీ అనే గీతం, తిక్కన అశ్వాసాంత గద్యాలు మొదలైనవి శ్రీశ్రీని జలపాతంగా ప్రవహింపచేసే అంతర్లీన విద్యుత్తుకు కారణాలు. తన అమోఘమైన శబ్దశక్తితో ఆధునిక ఆంధ్ర కవితా ప్రపంచానికి యుగకర్తగా భాసించారు శ్రీశ్రీ. వారి పూర్తిపేరు శ్రీరంగంశ్రీనివాసరావు. సామాజికస్పృహతో కూడిన రచనలతో సమాజాన్ని చైతన్యపరచడం జనులను విరాజిల్లింపచేయడం శ్రీశ్రీగారి అపురూప ఆశయం. విశ్వాసంతో నిరంతరాభ్యాసాన్ని చేస్తూ మనసు పొరలలో నిబిడీకృతమైన కొత్త విషయాలను అనుభవిస్తూ, క్రొంగొత్త రచనలు చేస్తూ ఊహాతీత వ్యక్తిత్వాన్ని వికసింపచేసుకోవడానికి ప్రేరణ శ్రీశ్రీ. 1928 సంవత్సరంలో విశాఖపట్టణంలో జన్మించిన శ్రీశ్రీ చిన్నతనం నుంచే పద్యాలు రాస్తూ, తన తండ్రి ప్రోత్సాహంతో పదహారు సంవత్సరాలకు ప్రఖ్యాత రచయితగా పేరు పొందారు. ప్రకృతితో తాదాత్మ్యం చెంది ఆ చైతన్యంలో విరాజిల్లే అంతర్ముఖ చైతన్య స్వరూపుడు, ఆధునిక యుగకర్త శ్రీశ్రీ. ఆయన రచనలలో మార్క్సిస్టు భావాలు ఎక్కువగా కనబడతాయి. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను, నేను సైతం భువన భవనపు బావుటానై పైకిలేస్తా' అంటూ ఎలుగెత్తిన భావం శ్రీశ్రీగారి ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యం మనకు కనబడతాయి. సమాజ ప్రభావం సాహిత్యంపై ఉంటుంది. ఆయన రచనలు వాస్తవిక దృక్పథానికి ఆదర్శమై యధార్థఘటన ప్రతిబింబించే విధంగా ఉండేవి. సమాజాన్ని ముందుకు నడిపించడమే నవ్యదృక్పథం. అచేతన వస్తువులకు చేతన ధర్మాన్ని అలంకరింపచేశారు. ప్రపంచంలో ప్రతీదీ కవితామయమేననే భావన స్ఫురింపచేశారు శ్రీశ్రీ. కళ్లుంటే చూచి, వాక్కుంటే వ్రాస్తే ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం అన్నారు. శ్రీశ్రీ ప్రముఖ సినీగేయ రచయిత. ఆయన రాసిన అనేక గేయాలు ప్రజలను పరవశింపచేసాయి. ఆహుతి, అల్లూరిసీతారామరాజు, నిర్దోషి, డాక్టరు చక్రవర్తి, ఆరాధన, ఇద్దరు మిత్రులు వంటి అనేక సినిమాలకు గేయ రచనను చేశారు. అనేక డబ్బింగ్ సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. ఆయనస్వయంగా 'చెవిలో రహస్యం' అనే సినిమా తీయడానికి ప్రయత్నించి నష్టపోయారు. ఎన్నోరేడియో నాటికలువ్రాసారు. వారు అనేక దేశాలలో పర్యటించారు. అనేక బిరుదులను, సత్కారాలను సొంతం చేసుకున్నారు. విప్లవ రచయితల సంఘంస్థాపించి దానికి అధ్యక్షునిగా పనిచేశారు. నిత్యసాహితీ కృషీవలుడు. జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారు. సంపాదించిన మొత్తం పోగొట్టుకోవటం, తన అస్థిరత వల్లసాహిత్య సంఘాలలో కలహాలు రావటం వంటివి అనేక ఆయన చవిచూశారు. అయినప్పటికి ధైర్యంకోల్పోకుండా అడుగు ముందుకేశారు. ఆయన ఆలోచనలలో దాపరికం లేకపోవడంవలన అనేక సందర్భాలలో సమస్యలను ఎదుర్కొన్నారు. చమత్కార సంభాషణలలో మర్మగర్భిత మాటలలోను శ్రీశ్రీదిట్ట. ఏదీ తనం తటాతానై నీ దరికిరాదు, శోధించి సాధించాలి' కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు, అదీ చేతకాకపోతే పాకుతూపో, అంతేకాని ఒకేచోట కదలకుండా ఉండిపోకు' నువ్వు పడుకునే పరుపు నిన్ను చీదరించుకోక ముందే బద్ధకాన్ని వదిలించుకో' ఈ జన్మని సద్వినియోగం చేసుకోకుండా లేని జన్మ గురించి ఆలోచించటం వ్యర్థం. వంటి అనేక ప్రేరణాత్మక సందేశాలిచ్చి ప్రజలను ముఖ్యంగా యువతనుమేల్కొలిపారు. శ్రీశ్రీ శబ్దశక్తితో చాకచక్యం చూపడంతోపాటు వర్గసిద్ధాంతాన్ని వరుస క్రమంగా నడిపించాడు. సమసమాజ సిద్ధాంతం కోసం కవిత్వంద్వారా శ్రమతో నూతన వ్యవస్థ నాంది పలికాడు. మార్క్సిస్టు తత్వానికి తెలుగులో భాష్యం చెప్పినవాడు శ్రీశ్రీ. ఆధునిక యుగ్గాన్ని కవిత్వం ద్వారా నడిపించగల శక్తి శ్రీశ్రీకి మాత్రం ఉందన్నా అతిశయోక్తికాదు. 'అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం' అంటూ చైతన్యదిశగా నడిపించారు. చివరిదశలో కేన్సర్ వ్యాధితో బాధపడి 1983లో జూన్ 15న తిరిగిరాని లోకాలకు పయనమయ్యారు. శ్రీశ్రీగారి చరిత్ర అనంతం. నాటికీ, నేటికీ, ఏనాటికీ సాహిత్య లోకానికి ఆదర్శప్రాయుడై మనందరిలోను నిత్యనూతనంగా జీవిస్తున్న వ్యక్తి శ్రీశ్రీ. వారికి సాహిత్య నీరాజనాలు. ●


నేడు శ్రీశ్రీ జయంతి




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



'ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తాం' 2లో

టూరిజం హబ్‌గా సూర్యలంక సముద్ర తీరం 6లో



విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89, పేజీలు : 10+4 వెల : 8.00


## జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల హవా



మొదటి ర్యాంకు సాధించిన సింగరాజు వెంకట్ కౌండిన్య

### ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించిన తెలంగాణ విద్యార్థి

### 100 పర్సంటైల్ సాధించిన 16 మంది

### 11 మంది తెలంగాణ, 5గురు ఏపి విద్యార్థులు

### మొత్తం 43 మంది 100 పర్సంటైల్ సాధించారు

### నేటి నుంచి అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ)-2023 మెయిన్స్ ఫలితాలను పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారం ప్రకటించింది. 100 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణకు చెందిన సింగరాజు వెంకట్ కౌడిన్య సాధించాడు. కౌడిన్యతోపాటు మరో 10 మంది తెలంగాణ విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. దేశ వ్యాప్తంగా 43 మంది విద్యార్థులు రెండు సెషన్‌లలో కలిపి 100 పర్సంటైల్(ఎన్‌టీఏ స్కోర్)ను సాధించారు. 100 పర్సంటైల్‌లో తెలుగు విద్యార్థులు హవా కొనసాగింది. తెలంగాణ, ఏపీ విద్యార్థులు 16 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో 11 మంది తెలంగాణ విద్యార్థులుండగా.. 5 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉన్నారు. జేఈఈ మెయిన్‌లో నుంచి 2.50 లక్షల మంది విద్యార్థులకు అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా.. వారు నేటి(ఆదివారం) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జెఇఇ మెయిన్-2023కి సంబంధించి ఇంజనీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే పేపర్-1 ను రెండు సెషన్‌లలో ≫2

# ఇక పట్టణాలకు కొత్త శోభ

## రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి

## మెరుగైన డ్రైనేజి వ్యవస్థ, మంచినీటి సౌకర్యం

## రాజమండ్రిలో వ్యర్థాల శుద్ధి ప్లాంటు: సిం జగన్



**విజయవాడ, ఏప్రిల్29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పట్టణాలు, నగరాలను ఆధునీకరించే దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. పట్టణాల్లో మౌలికవసతుల మెరుగుదల, రోడ్ల విస్తరణ, మరమ్మత్తులు,మంచినీటి వ్యవస్థ డ్రైనేటీ వ్యవస్థ, స్వచ్ఛతవంటి ఇతర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నది.నగర పంచాయతీ,మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోనిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.ఆ దిశలో సిఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలను అందిస్తున్నారు. ఆయా నగరపంచాయతీలు, పురపాలక ,నగర పాలక సంస్థల్లో అత్యంతవసర సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజాప్రయోజనంశాల్లో అడుగులు వెనక్కిపడకూదదని సిఎం జగన్ ఆదేశించారు. ఆయా సంస్థల ద్వారా లభించిన ఆదాయాన్ని అక్కడే వినియోగించే దిశలో చర్యలకు ఉపక్రమించాలని అధికారులకు ఆదేశించారు. పట్టణాభివృద్ధి,పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో ఆయన దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందుకోసం సిఎం ఎంఎస్ (ఎపి కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలులోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు.

ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు.మరో నెల రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యుత్తును తయారు చేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీప్లాంటు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలో 28 స్దానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు,పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు, మురుగు కాల్వలో పూడిక తొలగింపు,భూగర్భ మురుగునీటి వ్యవస్దల నిర్వహణ,పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు, వాటి నిర్వహణ, ≫2



## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితు డుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బె యిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో పాటు ఆయన రిమాండును మరోసారి పొడిగించింది. భాస్కర్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు అ రెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుంచడం తెలిసిందే. ఆయన రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం నాడు కోర్టులో హాజరు పరిచా రు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి తరపున ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలుచేశారు. భాస్కర్‌రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతున్నందున ఆయనకు ≫2

# అన్ని వసతులతో ఇళ్లు

## గృహనిర్మాణంలో శ్రీకాకుళం జిల్లాకు 3వ స్థానం

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



ఎపి టిడ్కో గృహ సముదాయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి ధర్మాన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** గృహాలు నిర్మాణంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ మంత్రి ధర్మాన ప్రసాదరావు వెల్లడించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం వైఎస్సార్ జగనన్ననగర్ పిఎంఎవై (అర్బన్) పాత్రునివలసలో లబ్ధిదారులకు అందించు ఎపి టిడ్కో గృహ సముదాయం ప్రారంభోత్సవంలో ఆయనతో పాటు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరు శ్రీధర్, జిల్లాకలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడు కుటుంబంతో సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. పాత్రునివలసలో నిర్మించిన టిడ్కో గృహాలు పూర్తిస్థాయిలో కాలువలు, విద్యుత్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలతో నివాస యోగ్యత కలిగిన గృహాలను లబ్ధిదారులకు గృహాలు అందించినట్లు వివరించారు. పెద్దపాడు, పాత్రునివలస, చాపరాం, కిల్లిపాలెం, తదితర గ్రామాలకు పెద్దప్రాజెక్టు ఏర్పాటు చేసి 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాత్రునివలస, పొన్నాడ, తదితర గ్రామాల్లో మరో 12వేల గృహాలు నిర్మిస్తామన్నారు. గృహనిర్మాణాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 3వ స్థానంలో ఉందన్నారు. లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా లాటరీపద్ధతిలో గృహాలు కేటాయించినట్లు స్పష్టం చేశారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పోరేషన్‌లో పాత్రునివలసలో 1280 ప్లాట్లు ప్రాజెక్టు విలువ రూ.105.62 కోట్లుతో నిర్మించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అమలుజరుగుతుందని, రహదారులు బాగున్నాయని, వంశధార, నాగావళి నదులనుంచి సాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో రాజకీయాలకు అతీతంగా జరుగుతుందన్నారు.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ప్రతీ పేదవారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పాత్రునివలసలో 1280ప్లాట్లును రూ.105.62 కోట్ల రూపాయలతో నిర్మించినట్లు వెల్లడించారు. పాత్రునివలసలో 40 బ్లాకులతో మొత్తం 1280 ప్లాట్లుకు (300 చ.అ. 480, 365 చ.అ. 192 మరియు 430 చ.అ.608) వాటి విలువ రూ.78.43 కోట్లని పేర్కొన్నారు. గృహాలు లబ్ధిదారుల పేరుతో ఒక్క రూపాయితో రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు అందించినట్లు వివరించారు. గృహాలు పూర్తిస్థాయిలో నిర్మించి, మురుగునీరు శుభ్రం చేసే యంత్రం, 5లక్షలు లీటర్లు కెపాసిటీ గల నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అద్దె ≫2



## సమ్మె విరమించిన కాంట్రాక్టు కార్మికులు

### సౌకర్యాలు వర్తింప చేస్తామని టిటిడి బోర్డు సభ్యుని హామీ

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అంకితభావంతో పాతికేళ్లపాటు విధులు...చాలీచాలని వేతనాలు, విశ్రాంతి లేని సేవలు వెరసి కుటుంబ పోషణ కష్టంగా మారిన నేపధ్యంలో కాంట్రాక్టు సంస్థ యాజమాన్యం తీరుకు సుమారు 3వేల మంది కార్మికులు నిరవధిక సమ్మెతో ఎట్టకేలకు టిటిడి బోర్డు సభ్యుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి హామీతో కార్మికులకు కొత్త వెలుగు నిచ్చినట్లయింది. కొత్తకాంట్రాక్టర్ల వద్ద పాతవారిని తీసుకుంటూ ఎప్పటిలాగే విధులు కేటాయిస్తామని, వారంలో ఒకరోజు సెలవు, ఇఎస్ఐ, పిఎఫ్, లడ్డూ కార్డు, దర్శనం సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆరురోజుల సమ్మెను విరమించారు. ఆదివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లు కార్మికులు ముక్తకంఠంతో వెల్లడించారు. ఇది వరకు ఉన్న సులభ్ కాంట్రాక్టు సంస్థను తొలగించినట్లు తెలిపారు. కార్మికులతో చర్చలు అనంతరం నూతనంగా కల్పిస్తున్న సదూపాయాలు, విధులు తదితర వాటిపై శనివారం రాత్రి తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో చంద్రగిరి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు.

తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి (తాను)కలసి తీసుకున్న మంచి నిర్ణయాలు, కార్మికుల నేతలతో కలిసి చర్చించిన చర్చలు ఫలించడం, నిర్ణయాలకు సానుకూలంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అంగీకారం వంటివి సత్ఫలి ≫2

## పలువురు ఐఎఎస్‌ల ఆకస్మిక బదిలీ

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌అధికారులు ప్రభుత్వం బదిలీ చేసింది. శనివారం రాత్రి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. జి,అనంత రామును బిసి సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేసింది. ఆర్థికంగా వెనుబడిన సంక్షేమ విభాగానికి అదనపు బాధ్యతలు కుడా అప్పగించింది. సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా జి.జయలక్ష్మి బదిలీ అయ్యారు. రజత్ భార్గవ నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషను శాఖను తప్పించింది. అయితే ఆయనను ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగించాలని నిర్ణయించింది. యువజన క్రీడలు,సాంస్కృతిక శాఖ అదనపు బాధ్యతలు రజత్ భార్గవ్ వద్దే ఉంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు శాఖ బాధ్యతలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణలో ఉంటాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.సిసిఎల్ఏ కార్యదర్శి ఎండీ ఇంతియాజ్‌కు మైనార్టీ శాఖ కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. జి,లక్ష్మిషాకు గ్రామ,వార్డు సచివాలయ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది.


ప్రధాని మోడీకి జనసేనాని అభినందన 9లో




శనివారం హైదరాబాద్‌లో చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కల్యాణ్

## చంద్రబాబుతో పవన్ భేటీ

### తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్29:** తెలుగుదేశం అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటసేపు ఇద్దరి మధ్య చర్చలు సాగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తాజా పరిస్థితులు,ప్రజా సమస్యలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో శనివారం సాయంత్రం ఇరువురు నేతలు సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది.

ఇటీవల కాలంలో ఇరువురు నేతలు భేటీ కావడం ఇది మూడోసారి. దీంతో వీరిద్దరి భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. చంద్రబాబు పవన్ భేటీతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి.

విశాఖలో మొదటిసారి జీవో నెంబర్1 అంశంపై వీరు సమావేశం కాగా, మరోసారి కుప్పంలో చంద్రబాబును ఆంక్షలు పెట్టి అడ్డుకోవటంతో పవన్ కలిశారు. ఇప్పటితో వీరు సమావేశం కావడం ఇది మూడోసారి. ప్రస్తుతం వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై కలిసి పోరాడే అంశాలపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం. వైఎస్సార్సీ అరాచకాలను తిప్పికొట్టే అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

# క్లైమాక్స్‌కు వివేకా హత్య కేసు

## అవినాష్ అరెస్ట్‌కు రంగం సిద్ధం?

### హైదరాబాదు నుంచి పులివెందులకు చేరుకున్న అవినాష్

### కడపలో రెండు సిబిఐ ప్రత్యేక బృందాలు

**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న హత్య కేసులో సీబీఐ తమ విచారణ క్లైమాక్స్ దశకు చేరినట్లు చెప్పవచ్చు. ఈ కేసులో ఇప్పటికే 7 మందిని అరెస్టు చేసిన సీబీఐ బృందం తాజాగా ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కడపలో 2 ప్రత్యేక బృందాలు తమ టీంతో సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన సిబిఐ ఇటీవల ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా అరెస్టు చేశారు. ఆయనకు 14 రోజులు కోర్టు రిమాండ్ విధించగా జ్యుడీషియల్ కస్టడీ విదించడంతో మే 10వ తేదీ వరకు ఆయన రిమాండ్‌ను పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన కుట్రదారుడిగా ఉన్నాడంటూ అవినాష్ తండ్రిని అరెస్టు చేసిన సీబీఐ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో వైఎస్.అవినాష్‌రెడ్డిని కూడా నిందితుడే అని అందులో ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని రాజకీయ కుట్ర కోణంతోనే తన్ను ఈ కేసులో ఇరికిస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులో కూడా తన వాదనలు వినిపించారు. అయితే సుప్రీంకోర్టు సీజేఐ ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత విచారణ దశలో ఈ కేసు ఉన్న సమయంలో తాము జోక్యం చేసుకోలేమని ఆయన అరెస్టుఆపకుండా మద్యంతర ఉత్తర్వులు కూడా ఇవ్వలేమని తేల్చిచెప్పింది. విచారణ దశలో సీబీఐకి ఉత్తర్వులు ఇస్తే సీబీఐ విచారణ ఎందుకని అవినాష్‌రెడ్డి తరుపు లాయర్లను ప్రశ్నించింది. అయితే తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఇంటీరియర్ బెయిల్‌ను కూడా సక్రమమైంది కాదని ఆ బెయిల్ ఉత్తర్వులను సుప్రీంకోర్టు అట్రాసిటీ సిటీగా భావించి టీ హైకోర్టుకు మొట్టికాయలు వేసింది.

ఈ తరుణంలో శుక్రవారం అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ విచారించిన టి హైకోర్టు ఇప్పటికిప్పుడు బెయిల్ మంజూరు విషయంలో ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని విచారణను జూన్ 5వతేదీకి వాయిదా వేసింది. అవినాష్‌రెడ్డి తరుపు న్యాయవాదులు సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేయాలా లేక ప్రత్యామ్నాయ మార్గాలపై అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాదులో ఉన్న ఎంపీ అవినాష్ శనివారం మధ్యాహ్నం బయలుదేరి పులివెందులలోని తన స్వగృహానికి చేరుకున్నారు. అప్పటికే కడప పులివెందుల్లో ఉన్న రెండు సిబిఐ బృందాలు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తారా.. లేక నోటీసు ఇచ్చి విచారణకు పిలుస్తారా అన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అవినాష్‌రెడ్డి తన నియోజకవర్గ పరిధిలో ఆదివారం గడప గడపకు కార్యక్రమం షెడ్యూలు కూడా ఇప్పటికే సిద్దం చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ బృందంలో ఎస్పీ వికాష్‌సింగ్ ఆధ్వర్యంలో ఒక బృందం, ఏఎస్పీ ముకేష్ ఆద్వర్యంలో మరో బృందం తమ సిబ్బందితో కడప, పులివెందుల్లో మకాం వేయడంతో ఆయన అరెస్టు తథ్యమని దీన్నిబట్టి స్పష్టం అవుతోంది.

## భారీ గాలులకు విరిగిపడిన ధ్వజస్తంభం



**గండేపల్లి (ఆలమూరు), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం అకస్మాత్తుగా వచ్చిన భారీ గాలులకు రామాలయంలో గల ధ్వజస్తంభం విరిగి పడిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శివారు చిలకలపాడులో జరిగింది. చిలకలపాడు కాలనీలో యూపీ పాఠశాల వద్ద గల సీతారాముల ఆలయంలో భక్తులు ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం విరిగి పైన గల మేకలను శనివారం సాయంత్రం వీచిన భారీ గాలులకు భారీ శబ్దంతో ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రామాలయంలో పాత ధ్వజ స్తంభం స్థానంలో 10 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పైభాగం విరిగిపోవడంతో ఎటువంటి అరిష్టం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

## వారాంతంలో లడ్డూకౌంటర్లు వెలవెల



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులకు ముందు....వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. టిటిడి ఊహించని రీతిలో భక్తులు శనివారం తిరుమలకు పెద్దగా చేరుకోలేదు. వారాంతం కావడం....వరుసగా సోమవారం వరకు సెలవులు వచ్చినా ఏడుకొండలవాడి దర్శనానికి భక్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. శనివారం ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో అనుమతించారు. ఉదయం 10గంటలకు వివిఐపి బ్రేక్ దర్శనాలు ప్రారంభ సమయంలోపే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో ఎలాంటి టోకెన్లు లేని భక్తులు 3 కంపార్ట్‌మెంట్లలో ఉన్నా వారిని క్యూలైన్లలో నేరుగా ఆలయంలోనికి అనుమతించారు. మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు తిరుమలలో పెద్దగా లేరు. సామాన్యభక్తులకు గదులు కూడా సులభంగా కేటాయించారు. శనివారం ఉదయం నుండి సర్వదర్శనం టైమ్‌స్లాట్, 300 రూపాయలు టిక్కెట్టు కలిగిన భక్తులను నేరుగా వైకుంఠమ్ 1 నుంచి ఆలయంలోనికి అనుమతించడంతో రెండుగంటల్లోనే వెంకన్న దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చారు. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు లడ్డూప్రసాదాల కోసం వచ్చిన వారికి వచ్చినట్లే అడిగినన్ని లడ్డూలు ఇచ్చారు. సాధారణంగా వారాంతం శనివారం భక్తుల రద్దీతో లడ్డూకౌంటర్లు కిటకిటలాడేవి. అయితే శనివారం మధ్యాహ్నం 2గంటల వరకు కూడా భక్తులు లడ్డూప్రసాదం పంపిణీకేంద్రంలో కౌంటర్లవద్దకు చేరుకుని లడ్డూలు అందుకున్నారు. ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు లడ్డూ కౌంటర్లు వెలవెలబోయాయి. శనివారం సాయంత్రం వరకు 42వేలమంది భక్తులకు మహాలఘులో గోవిందుని దర్శనం చేయించారు.

## గజవాహనంపై పరిణయమండపానికి శ్రీనివాసుడు: పల్లకీపై అమ్మవార్లు




**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి::** అలనాటి నారాయణవనంలో సాక్షాత్తు ఆకాశరాజు కుమార్తె పద్మావతిదేవిని వివాహమాడిన శుభముహూర్తం, శుభ ఘడియలను కలియుగంలో నేటికీ ఆచరిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం మూడురోజులు పద్మావతి పరిణయోత్సవాలు ఆనవాయితీగా జరిపిస్తున్నారు. ఈ పరిణయోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం తొలిరోజు ఏడుకొండలవాడు శ్రీదేవీభూదేవులతో కలిసి ఆలయానికి చేరువలోని నారాయణగిరి ఉద్యానవనంలోని అందంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికకు మంగళవాయిద్యాల మధ్య,వచ్చిన తోరణాలలో వేంచేశారు. ఇక్కడ గజవాహనంపై స్వామివారిని, పల్లకిలో అమ్మవార్లను కొలువుదీర్చి వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు ముందుగా స్వామి అమ్మవార్ల తరఫున పూలబంతులను విసిరేయడం, దండలు మార్చుకోవడం జరిగింది. ఓ వైపు అధికారులు మరోవైపు అర్చకులు ఈ తంతును జరిపించారు. అనంతరం ప్రత్యేక నివేదన సమర్పించి తిరిగి ఉత్సవ మూర్తులను ఆలయంకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీ కొట్టిన హార్టికల్చర్ వర్సిటీ విసి కారు

### విసి సతీమణి ఉషశ్రీ జానకిరామ్ దుర్మరణం

### ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విసి జానకిరామ్, డ్రైవర్



**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రయాణిస్తున్న కారు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద శనివారం ప్రమాదానికి గురయింది. అనంతరాజుపేట నుంచి తాడేపల్లిగూడెం వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమయంలో కారులో వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకిరామ్, ఆయన భార్య ఉషశ్రీ, కారు డ్రైవర్ శ్రీను ప్రసాద్ ఉన్నారు. చేబ్రోలు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వైస్ చాన్సలర్ భార్య ఉషశ్రీ జానకిరామ్ ను ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. వైస్ చాన్సలర్ జానకిరామ్ ప్రస్తుతం తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ శ్రీను ప్రసాద్ ను మెరుగైన చికిత్సకోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న వైస్ ఛాన్సలర్ జానకిరామ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, వైకాపా నాయకులు కొట్టు విశాల్ పరామర్శించారు. ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. వైస్‌ఛాన్సలర్ సతీమణి ఉషశ్రీ జానకిరామ్ మరణ వార్త ఉద్యాన విశ్వవిద్యాలయంలో విషాదం నింపింది.వర్శిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలంటూ రైతులు రాస్తారోకో



నందమూరు గ్రామం వద్ద ధాన్యం బస్తాలతో రాస్తారోకో చేస్తున్న రైతులు

**తాడేపల్లిగూడెం,ఏప్రిల్29,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ రైతులు శనివారం నిరసనకు దిగారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామం వద్ద రహదారిపై రాస్తారోకో చేసారు. రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆ తర్వాత మిల్లులు వద్ద ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. నూక అయిపోతుందంటూ మిల్లర్లు ధాన్యం బస్తాలు దించుకోకుండా రోజులు తరబడి ట్రాక్టర్లు, లారీలను మిల్లులు వద్ద ఆపేస్తున్నారని, దీనివలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. మిల్లర్లు కటింగ్ పెడుతూ దానికి డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని మిల్లులువద్ద ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో రైతులకు మద్దతుగా తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రామ్‌ప్రసాద్‌చౌదరి, శనగన రాంబాబు, అరసాల ప్రసాద్, గారుసుపూడి సర్వేశ్వరరావు, దానయ్య, ఆరుగొలను బాలయ్య, నిడదవోలు త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నిమిషాల్లో ముగిసిన హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

## అవినీతిచైర్‌పర్సన్ తప్పుకోవాలన్న అసమ్మతి: ఆధారాలు చూపాలని ఇంద్రజ కౌంటర్



నేలపై కూర్చొని ప్లకార్డులతో వైఎస్సార్సీ కౌన్సిలర్ల నిరసన ,ఆరోపణలు ఖండిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ్ బైఠాయించిన టిడిపి సభ్యులు

**హిందూపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కౌన్సిల్‌లో అసమ్మతి మరింత ముదిరింది. శనివారం ఉదయం చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశం కేవలం రెండు నిమిషాల్లో ముగించడంపై కౌన్సిలర్ల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. అజెండాలోని అంశాలపై చర్చ కూడా జరగకుండానే ముగించడం గమనించిన వైసిపి అసమ్మతి కౌన్సిలర్లు శివ కుమార్, అసిఫుల్లా, తదితరులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ దూసుకొచ్చారు. మున్సిపాలిటీలో పలు అంశాలపై చైర్‌పర్సన్ ఇంద్రజ అనుసరిస్తున్న విధానాలు అవినీతికి కారణమవుతున్నాయని ఆరోపించారు. అజెండాలోని అంశాలే కాకుండా టేబుల్ అజెండా రూపొందించి అందులో పది వివాదాస్పద అంశాలను పెట్టి ఆమో దింపచేసుకోవాలని చైర్‌పర్సన్ ప్రయత్నిస్తున్నారని వారు మండిపడ్డారు. దీంతో ఒకే పార్టీకి చెందిన కౌన్సిలర్ల మధ్య రచ్చ ప్రారంభమైంది. తన సీటు నుండి చైర్‌పర్సన్ వెళ్లిపోవడంతో కౌన్సిల్‌హాల్‌లో అసమ్మతి వర్గానికి చెందిన 14 మంది వైసిపి కౌన్సిలర్లు ప్లకార్డులు చేతబూని నేలపై కూర్చుని నిరసనకు దిగారు. చెత్తపాలన చైర్‌పర్సన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం అసమ్మతి కౌన్సిలర్ శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ పరిగి బస్టాండ్‌లో మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారులు, పూల వ్యాపారులకు దుకాణాలు కేటాయించేందుకు లక్షలాది రూపాయల అవినీతికి చైర్‌పర్సన్ పాల్పడ్డారని ఆరోపించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసినా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సంబంధిత కాంట్రాక్టర్ పర్సేంటేజీలు ఇవ్వలేదని అందుకే అది పెండింగ్‌లో పడిందన్నారు. రైల్వేరోడ్డు విస్తరిస్తామని చెప్పిన చైర్‌పర్సన్ తన పదవీకాలం ముగిసేలోపు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటీలో చెత్తపాలన సాగుతోందని చేతకాకపోతే ఆ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోవాలని సలహా ఇచ్చారు. అసమ్మతి సభ్యులు ఆరోపణలపై ఇంద్రజ తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడి వుంటే ఆధారాలు వుంటే చూపాలని సవాల్ విసిరారు. మార్కెట్ వ్యాపారులు, ప్రజలకు మంచి జరగాలన్నదే తమ ప్రయత్నమన్నారు. సెంట్రల్ లైటింగ్ సిస్టంట్‌లో సంబంధిత కాంట్రాక్టర్‌ను తాను పర్సేంటేజీలు అడగలేదని ఆర్‌అండ్‌బి శాఖ వారు రోడ్డు కటింగ్‌కు 15 లక్షలు కట్టాలని చెప్పడంతో ఆ డబ్బు చెల్లింపులో జాప్యమవుతోందన్నారు. రైల్వేరోడ్డు విస్తరణ 70 శాతం పూర్తయిందని సకాలంలో పూర్తి చేస్తామన్నారు. మరోవైపు తెలుగుదేశంపార్టీకి చెందిన కౌన్సిలర్లు డిఇ రమేష్, సతీష్, రాఘవేంద్ర, తదితరులు చైర్‌పర్సన్ పోడియం వద్ద కూర్చున ఆందోళనకు దిగారు. పట్టణ ప్రజల సమస్యలు చర్చించకుండా రెండు నిమిషాల్లో కౌన్సిల్ సమావేశం ఎలాముగిస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 మంది వైసిపి కౌన్సిలర్లను జనం గెలిపిస్తే మీరు డ్రామాలు ఆడుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో మంచినీటి పథకం హిందూపురంకు రావడం వల్ల నేడు ప్రజలకు నీటి సమస్య లేదన్నారు. మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణ శివారు ప్రాంతంలోని పోచనపల్లి వద్ద పెన్నానది బ్రిడ్జి రెండేళ్ల క్రితం వరదకు కొట్టుకపోయిందన్నారు. తాత్కాలిక మరమ్మతులు మాత్రమే చేయడం వల్ల ఇటీవల రెండు లారీలు ఆ బ్రిడ్జి వద్ద బోల్తాపడ్డాయని స్కూల్ బస్సులు నిత్యం ఆ మార్గంలో వెళుతుంటాయని బస్సులకు ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఎల్‌సి ఇక్బాల్ ఇప్పటికైనా స్పందించి అధికారులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తెప్పించే ప్రయత్నం చేయాలని కోరారు. గతంలో కళాశాలల వద్ద ఈవ్‌టీజింగ్‌లు జరగకుండా పోలీసులు పర్యవేక్షణ చేసేవారని ఇప్పుడు అసలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు తమ విధులను ఎందుకు నిర్వర్తించడం లేదని వారు ప్రశ్నించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో గడప గడపకు సంక్షేమ పథకాలే : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పార్టీలు, కుల, వర్గ, మత రహితంగా పథకాలను అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉదయభాను ప్రసంగించారు. అవినీతికి తావులేకుండా పరిపాలన జరుగుతుందని, అనేక రకాల సంస్కరణలను సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యిందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలపట్ల సంతోషంగా ఉన్నారని, రైతులు కూడా సంతృప్తి చెందుతున్నారని, పంట నష్టాలు వాటిల్లితే ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. జగన్మోహనరెడ్డి మాకు మేలుచేశారు కాబట్టి ఆయన రుణం తీర్చుకుంటామంటూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు ఎంతో సత్వర ప్రయోజనం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో 15 వేల సచివాలయాలు పనిచేస్తున్నాయని, సన్నకారు-చిన్నకారు రైతుల అవసరాలు కూడా గుర్తించి ప్రభుత్వం తదనుగుణంగా వారి సమస్యలు పరిష్కరిస్తోందన్నారు. చంద్రబాబు సచివాలయ వ్యవస్థ బాగాలేదు అది తుగ్లక్ పరిపాలన అంటుంటే ఆయన కుమారుడు లోకేష్ తాము అధికారంలోకి వస్తే సచివాలయాలను కొనసాగిస్తామంటూ పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. కాగా సమావేశంలో యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మాజీ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పలువురు యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

**మా నమ్మకం నువ్వే జగన్ బైక్ ర్యాలీ:** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్‌ఆర్‌సిపి చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం కావటంపై హర్షం వ్యక్తంచేస్తూ పార్టీ నాయకులు కాకార్యకర్తలు జగ్గయ్యపేట పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జగన్మోహనరెడ్డికే మా మద్దతు అంటూ నినాదాలు చేశారు.

## ఏటిఎంలో అగ్నిప్రమాదం

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు నగరంలోని వేదాయపాళెం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్న సమయంలో స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా ఏటిఎం గదిలో దట్టమైన పొగలతో కూడిన మంటలు రావడంతో దుకాణదారులు బెంబేలెత్తి బ్యాంక్ అధికారులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది క్షణాలవ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలు పక్క దుకాణాలకు వ్యాప్తిచెందకుండా సహాయక చర్యలు చేపట్టారు.



స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా సిబ్బంది మాత్రం అక్కడికి చేరుకోకపోవడంతో ఈ ఘటన పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారులు షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఒకే మిషన్‌లో వుండే గదిలో గతంలోకూడ ఇలాంటి ఘటనే చోటుచేసుకోవడంతో పలుఅనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సాధారణంగా ప్రతి బ్యాంక్ కూడా ఏటిఎం మిషన్లువుండే గదిలో ఎటువంటి ప్రమాదంజరిగిన వెంటనే దగ్గర్లో ఉన్నటువంటి ఆ బ్యాంక్ సంబందిత బ్రాంచ్‌కి అలారం మోగేల ఏర్పాట్లు చేస్తుంటారు. కాని ఈరోజు జరిగిన సంఘటనలో ఇలాంటి చర్యలు ఎందుకుచేపట్టలేదనే ప్రశ్నలు ప్రజలకు తలెత్తుతుంది. అసలు ప్రమాద సమయంలో ఆ మిషన్‌లో ఎంత నగదు ఉందనేది కూడా స్పష్టంచేయలేక పోతున్నారంటే సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం. పోలీసులు పూర్తి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బాబు మాటలు నమ్మి బోల్తాపడకండి

### పీలేరులో మళ్లీ వైసీపీ విజయకేతనం ఎగురవేయాలి

### పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మంత్రి పెద్దిరెడ్డి భరోసా



శనివారం పీలేరుఓ కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి పెద్ది రెడ్డి

**పీలేరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాటలు నమ్మి ప్రజలు ఎవరు బోల్తాపడకండని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పీలేరు మండలంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామాల్లో శుద్ధ నీటి ప్లాంట్లను ప్రారంభించారు. అనంతరం స్థానిక కడప రోడ్డులోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన పీలేరు, కేవి.పల్లె మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలోనూ మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు వస్తే జాబు వస్తుందని, డ్వాక్రారుణాలతో పాటు రైతుల అనేక రకాల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చాన ఆమాటలు తుంగలో తొక్కారని చెప్పారు. అవసరానికి ఓ మాట చెప్పి ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోను విఫలమైయ్యారని ఆరోపించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాము ఎన్నికమ ముందు చెప్పిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.44 శాతం నెరవేర్చామన్నారు. ఈఘనత దేశంలో ఏరాష్ట్ర సీఎంకు లేదన్నారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా పీలేరు మండలంలో శుద్ధ నీటి ప్లాంట్ల ఏర్పాటు జరిగిందని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించలన్నదే తమ లక్ష్యం అన్నారు. రూ.2400కోట్లతో వైఎస్సార్ జిల్లా గండికోట రిజర్వాయర్ నుంచి వెనుకబడిన నియోజకవర్గాలైన పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె, రాయచోటికి తాగు, సాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. సదుం మండలంలోని ఆవులపల్లె రిజర్వాయర్ నుంచి రూ.672కోట్లు వ్యయంతో సదుం, సోమల, పులిచెర్ల, రొంపిచెర్ల, పీలేరు మండలాలలకు తాగునీరు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఎం సహాయ నిధి నుంచి చంద్రయ్య అనే వ్యక్తికి రూ.4 లక్షలు, వెంకటలక్ష్మమ్మకు రూ.2.25లక్షల చెక్కులనులబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి, సర్పంచి డాక్టర్‌హబీబ్‌బాషా, జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండీ రఫీ, నియోజకవర్గ పరిశీలకు సహదేవరెడ్డి, అన్నమయ్య జిల్లా మహిళా కన్వీనర్ మహిత ఆనంద్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, నల్లారి తిమ్మారెడ్డి, పీలేరు, కేవి.పల్లె మండలాల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా, డివిజన్ మండల స్థాయి నాయకులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సూర్యలంక పొంతాన్ని టూరిజం హబ్‌గా తయారు చేస్తాం: మంత్రి రోజా




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

**బాపట్ల.ఏప్రిల్29,ప్రభాతవార్త:** బాపట్ల సూర్యలంక సముద్రతీర ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తయారుచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పర్యాట,సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.బాపట్ల మడలం అడవి పల్లెపాలెంలో నిర్మించిన రిసార్ట్స్‌ను మంత్రి ఆర్‌కె రోజా శనివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ బాపట్ల పూర్యలంక ప్రాంతంలో టూరిజం ప్రదేశంగా విస్తరించడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. సూర్యలకం ప్రాంతంలో ఉన్న 25 ఏకరాల అటవీశాఖ భూముల్లో రిసార్ట్స్ నిర్మించడానికి భూములను పరిశీలించడం జరిగిందన్నారు. దీనికి సంబందించిన డిపిఆర్ ప్రభుత్వానికి పంపించామన్నారు. సూర్యలంక హరిత రిస్సార్ట్స్‌లో మరో 4 అదనపు సూట్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.బాపట్ల శాసన సభ్యులు,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో బాపట్ల,చీరాల పట్టణాలు జంట నగరాలుగా రాబోయే రోజుల్లో తయారు అవుతాయన్నారు. బాపట్ల నుంచి అడవి పల్లెపాలెం మీదుగా జాతీయ రహదారి 216 వరకు 4లైన్‌ల రహదారిగా రూ.135 కోట్ల రూపాయలతో నిర్మించడానికి ముఖ్యమంత్రి అమోదం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్మలెంట్ సభ్యులు నందిగం సురేష్,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి,చీరాల వైసిపి ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్‌బాబు,బాపట్ల జిల్లాజాయింట్ కలెక్టర్ సిహెచ్‌శ్రీధర్,ఆర్‌డివో జి.రవీందర్ పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ప్లెక్సీల కలకలం

**అనంతపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ప్రధాన వీధుల్లో పలుచోట్ల శనివారం వేసవి ప్లెక్సీలు చర్చనీయాంశంగా మారింది. డీజిల్ దొంగ ఎవరని ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఫోటోలు వేసి ఏర్పాటు చేసిన ప్లెక్సీలు తాడిపత్రి పట్టణ ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. తాడిపత్రి పట్టణంలో ప్రధాన కూడలిలో అధికార వైసీపీ పార్టీ నాయకులు ప్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా తాడిపత్రి మున్సిపాలిటీలో అక్రమంగా డీజిల్ మాఫియా జరుగుతుందని మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాడిపత్రి పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్లెక్సీలు చూసి చూసి నగర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ ప్లెక్సీలో పేర్కొన్న వివరాలు పరిశీలిస్తే జేసి ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 2014-19 వరకు డీజిల్ కొరకు చేసిన ఖర్చు 5.47 కోట్లు ఉండేది. అప్పట్లో లక్షల లీటర్లు సుమారు 70 రూపాయలు ఉండేది. 2014-2019 వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో 8,39,931 లీటర్ల డివిజన్‌లో వినియోగించారు. పెద్దిరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత వేల





లీటర్లు, డీజిల్ రేటు సుమారు 90 రూపాయలు ఉంది. 2019 నుంచి నేటి వరకు తాడిపత్రి మున్సిపాలిటీలో వినియోగించిన డీజిల్ 3,68,671 లీటర్లు వినియోగించారు. డీజిల్ కొరకు ఖర్చు చేసిన సొమ్ము 3.27 కోట్లు, ఎవరి పాలనలో ఎంత ఖర్చు చేశారో తాడిపత్రి ప్రజలే తెలుసుకోవాలని బ్యానర్లు ఏర్పాటు చేశారు. డీజిల్ దొంగ ఎవరు అనేది తాడిపత్రి ప్రజలే తెలుసుకోవాల్సి ప్లెక్సీలలో పేర్కొన్నారు.ఈ ప్లెక్సీలపై తాడిపత్రిమాజీ ఎమ్మెల్యే తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు పాలించే అర్హత లేదు

### జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ



మాట్లాడుతున్న అరుణ

**నెల్లూరు, ఏప్రిల్29 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పేర్కొన్నారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని 7వ డివిజన్ నవాబుపేటలో పార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరుగుతున్న జనంకోసం జనసేన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమె నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అధికారంలోని వచ్చిన నాల్గుగేళ్ల కాలంలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందన్నారు. అభివృద్ది అంటే ఏంటో తెలియని పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని దుయ్యబట్టారు. ప్రజలను పాలించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాలవారు, కాంట్రాక్టర్స్, ఉద్యోగులు,ఉపాధ్యాయులు , ఇలా అన్నీ వర్గాల వారు జగన్ చేతకాని పాలతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మాట తప్పం, మడమ తిప్పం అని ప్రగలాబాలు పలుకు తున్న వైకపా నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేదం అంటూ ఇచ్చిన ఏ హామీలను నెరవేర్చలేదన్నారు. ఇష్టాను సారంగా కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ప్రజా జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతందని తెలిపారు. యువతకు ఉపాది అవకాశాలు లేక వలస వెల్లే పరిస్థిది ఏర్పడిందని, రాష్ట్రం గురించి, ప్రజల భవిష్యత్ గురించి ఆలోచించే వారు రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రజా శ్రేయస్సుకోసం విలాసవంతమైన జీవితాన్నివదిలి పార్టీని స్థాపించిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లోముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సుందరామిరెడ్డి, ఆలియా తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి పెరగాలి

### హైదరాబాద్ యూనివర్సిటీ విసి ఆచార్య బిజెరావు

### ఘనంగా జరిగిన ఎపి ఎస్ఆర్ఎం రీసెర్చ్ డే

### రీసెర్చ్ స్కాలర్లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ ప్రదానం



**మంగళగిరి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లోనూ శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి అతివేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బిజె రావు సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనా తత్వం పెరగాలని, అప్పుడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. శనివారం ఉదయం ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 16వ రీసెర్చ్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆచార్య బిజె రావు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు. దేశం కోసం శాస్త్ర సాంకేతిక పరంగా ఏదైనా చేయాలన్న తపన విద్యార్థుల్లో పెరిగితే, ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతమవుతాయంటూ, ఆ దిశగా బోధకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచించాలని సూచించారు. సీఎస్ఐఆర్-నేషనల్ ఫిజికల్ లేబోరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల బ్రాండును నిర్మించేది విద్యార్థులేనన్నారు. ఏదేని విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని దాని పాత విద్యార్థులే ప్రతిబింబిస్తుంటారన్నారు. బోధన, పరిశోధనల్లో ఏపి ఎస్ఆర్ఎం ముందుండటం సంతోషకరమన్నారు. వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొన్నారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ, గడచిన మూడేళ్ళలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హైడ్రోజన్ మిషన్, డీప్ ఓషన్ మిషన్, సూపర్ కంప్యూటింగ్ మిషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రోగ్రాములను ప్రవేశపెట్టిందని, వీటిని జయప్రదం చేయడానికి యూనివర్సిటీలు ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీరు ఆవిష్కరించారు.

**విద్యార్థులకు గోల్డ్,సిల్వర్ మెడల్స్**

ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 30మంది స్కాలర్లు, విద్యార్థులకు బంగారు పతకాలు, 12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపథ్, డాక్టర్ రంజీత్ థాపా, రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ శిరీష, డాక్టర్ మణికంఠన్ లు పాల్గొన్నారు.



నృత్యకళాకారులతో కలిసి నాట్యం చేస్తున్న రోజా

## ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తాం: ఏపి మంత్రులు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర నాట్యాన్ని విశ్వవిఖ్యాతం చేస్తామని ఏపీ మంత్రులు ఆర్కే రోజా, అంబటి రాంబాబు అన్నారు. విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి కళా క్షేత్రంలో ప్రపంచ నాట్యదినోత్సవాల్లో భాగంగా శనివారం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కూచిపూడి, భారతనాట్యంతో పాటు సంప్రదాయ నాట్యాలకు మంచి ప్రోత్సహం ఇస్తామన్నారు. మన సంప్రదాయక నృత్యరీతిలకు ప్రాశ్చాత్య నాట్యాలు ఎంత మాత్రం సరితూగవన్నారు. నాట్యంలో అపార ప్రతిభను కన్పరిచిన వారికి సాంస్కృతికశాఖ పూర్తి ప్రోత్సహం అందిస్తామని తెలిపారు. నృత్యకళాకారులు ప్రత్యేక ప్రోత్సాహాలు, క్షేత్ర స్థాయి నుంచి నృత్యపోటీలు నిర్వహించి అవార్డులు ఇస్తామన్నారు, నాట్యరీతులన్నింటికి ప్రభుత్వం మంచి ప్రోత్సహం అందిస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రఖ్యాత నృత్యకులు తమ ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో చేసారు. అత్యంత ఆహ్లాదకరంగా ఈ ప్రదర్శనలు చేసారు. ఈ నృత్య ప్రదర్శకులతో కలిసి మంత్రి రోజా నర్తించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక అంశాలను హావభావాలతో నృత్యరూపకంగా ప్రదర్శించే అవకాశం భారతీయ నృత్యరూపకాలకే ఉందన్నారు. కూచిపూడి సహత్వానికి దగ్గరైన అంశాలతో ఉంటుందన్నారు. భామా కలాపం నృత్యరూపక ప్రదర్శన అద్భుతమన్నారు. కూచిపూడితో కలిపి భారత నాట్యం చేసే మంచి డ్యాన్సర్లు మనకు ఉన్నారన్నారు. ప్రపంచ నాట్య దినోత్సవాల్లో భాగంగా రోజా పలువురు నృత్యకారిషణిలు అవార్డులతో, ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు.

# పశువుల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ

### మంత్రి సిదిరి అప్పలరాజు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** పశువుల ఆరోగ్యానికి సంబంధించి సీఎం జగన్ పూర్తి శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారని ఏపీ మత్స్య, పశుసంవర్ధశాఖా మంత్రి సిదిరి అప్పలరాజు వ్యాఖ్యానించారు. పశువుల ఆరోగ్యానికి భద్రత, భరోసా ప్రభుత్వం కల్పిస్తేందన్నారు. పాడి రైతులకు, పశువుల పెంపకందార్లుకు మేలు చేస్తూ సీఎం జగన్ విప్లవాత్మక కార్యక్రమాలు ప్రవేశపెట్టా రని రాష్ట్ర పశుసంవర్ధక ,డెయిరీ, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం -2023 సందర్భంగా శని వారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్ర య్య కళాక్షేత్రంలో పశుసంవర్ధక శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పశు వైద్య దినోత్సవం-2023 సందర్భంగా పశువైద్య వృత్తిలో వైవిద్యం, సమానత్వం, సమగ్రతను ప్రోత్స హించడం అనే థీమ్‌పై ఆయప సుదీర్గంగా చర్చించి విలువైన, సలహాలు, సూచనలు అందించారన్నారు. నాలుగేళ్ళ పశు సంవర్ధక శాఖ సాధించిన పురోగతిని, సాధించాల్సిన ప్రగతిని, లక్ష్యాలను మంత్రి క్లుప్తంగా వివరించారు. పశు సంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని అభినందించాల న్నారు. నోరులేని మూగజీవాలకు సేవ చేయడం దేవుడిచ్చిన అదృష్టంగా భావించాలని సూచించారు.

## జెఇఇ మెయిన్-2023లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

### ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 1,10ర్యాంకులు సాధించిన శ్రీచైతన్య

**సైబరాబాద్ జోన్ ప్రతినిధి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** జెఇఇ మేయిన్ 2023 పలితాలలో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే ఓపెన్ కేటగిరిలో 300కు 300.మార్కులతో ఆలిండియా 1.ర్యాంక్ (వెంకట కౌండిన్య అప్లికేషన్ నెంబర్ 230310124339)తో పాటు ఆలిండియా 10.ర్యాంకు (కె.సాయినాథ్ శ్రీమంత్ అప్లికేషన్ నెంబర్ 230310286801) , టాప్ 10.లోపు 2. ర్యాంకులు, వందలోపు 23. ర్యాంకులు, ఆలిండియా అన్ని బ్రాంచీల నుంచి టాప్ 100.లోపు 91.ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మా మాట్లాడుతూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఆన్‌లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటి, ఎన్ఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. రాబోవు పరీక్షలలోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని శ్రీచైతన్య సంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావ్ అభినందించారు.



## జెఇఇ మెయిన్-2023 ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 2, 5, 6 ర్యాంక్‌లతో నారాయణ రికార్డ్



**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్తులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6 వంటి 10 లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో లోహిత్ ఆదిత్య సాయి 2వ ర్యాంక్, కౌషల్ విజయ్ వార్గేయ 5వ ర్యాంక్‌ను, సాయి దుర్గారెడ్డి ఎన్ 6వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6, 12, 14, 25, 26, 30, 34, 38, 40, 45, 55, 57, 65, 66, 67, 71, 72, 73, 80, 82, 85, 100 వంటి 25 టాప్ ర్యాంకులతోపాటు 1000లోపు 160 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్టు తెలిపారు. వీరిలో 85 మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులే కావడం గమనార్హం. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 1, 1, 2, 3, 3, 4, 5, 5, 6, 6, 8, 9 వంటి 10లోపు 14 ర్యాంకులతోపాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100లోపు 108 ర్యాంకులు కైవసం చేసుకుని జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని సాటిరారని, మరోసారి నిరూపించామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు.

జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ మెయిన్ పరీక్ష కోసం నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్-లెర్న్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్, అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవేశం కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికాముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.

## ప్రధాని మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్



### ఐక్యరాజ్యసమితిలోనూ ప్రత్యక్షప్రసారం ప్రపంచదేశాల్లో ప్రసారానికి విస్తృత ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ప్రధాని నరేంద్రమోడీ నెలావారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ వందవ ఎపిసోడ్‌నుప్రపంచ వ్యాప్తంగాప్రసారంచేసేందుకు భారతీయ జనతాపార్టీ ఏర్పాట్లుచేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, యూరోప్ దేశాల్లోకూడాప్రసారానికి అక్కడి ప్రవాసభారతీయులు ఏర్పాట్లుచేసారు. నేరుగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో ప్రధానిమోడీ 30 నిమిషాలపాటుచేసే మన్‌కీబాత్‌ప్రసంగం ప్రసారంచేసేందుకు సమితి ఏర్పాట్లుచేసింది. ప్రత్యక్షప్రసారంతో అనేక కూడళ్లలో స్క్రీనింగ్ ఏర్పాటుచేసింది. ఇక భారతీయ జనతాపార్టీ హైకమాండ్‌తోపాటు రాష్ట్రాల యూనిట్లుకూడా విస్తృత ఏర్పాట్లుచేసాయి. వందవ ఎపిసోడ్ ప్రసారంచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతీయ రిజర్వు బ్యాంకు 100 రూపాయల కరెన్సీ నాణేన్ని కూడా విడుదలచేస్తోంది. విభిన్న అంశాలకు సంబంధించి ప్రధానిమోడీ తన వందవ ఎపిసోడ్‌లో ప్రస్తావనకు తెస్తారు. మొట్టమొదటిసారిగా 2014 అక్టోబరు 3వ తేదీ మొదటి మన్‌కీబాత్ ఎపిసోడ్‌ను ప్రసారంచేసారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లపై విస్తృతంగా ప్రసారం అవుతుంది. అలాగే వివిద ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారాలు, డిజిటల్ లైవ్ వీడియో, ఇతర టివి ఛానెళ్లప్రత్యక్ష ప్రసారాలుకూడాచేస్తున్నాయి. ఆకాశవాణి ప్రత్యేకప్రోగ్రాంద్వారానే దేశ ప్రజలకు తాను మరింత చేరువకాగలిగానని ప్రధాని ఇటీవలే 91 ట్రాన్స్‌మిటర్ల ప్రారంభోత్సవంలో పేర్కొన్నారు. బిజెపి పాలనలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోకూడా ఈ మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌నుప్రసారం చేయనున్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు వందవ ఎపిసోడ్‌కు గుర్తుగా 100 మంది విశిష్ట అతిధులతో ఈ ఎపిసోడ్‌ను వీక్షించనున్నారు. గవర్నర్ల కార్యాలయాల్లోని దర్బార్ హాళ్లను ఇందుకు వేదికచేస్తున్నారు. ప్రతి బిజెపి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ముఖ్యకూడళ్లలో ఈ ఏర్పాట్లుచేస్తున్నారు. వంద ఎపిసోడ్‌లకు చిహ్నంగా ఎంపిల నియోజకవర్గాల్లోకూడా కనీసం వంద చోట్ల ఈప్రసారం కావాలన్న లక్ష్యం బిజెపి విధించింది.

# రజనీకాంత్ అబద్ధాలు మాట్లాడి పరువు పొగొట్టుకున్నారు: మంత్రి రోజా

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ స్టార్ రజనీకాంత్ చంద్రబాబును పొగడం ద్వారా తన పరువు మొత్తం పొగొట్టుకున్నారని ఏపీ పర్యాటకశాఖా మంత్రి ఆర్కెరోజా ఆరోపించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిన్న విజయవాడలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సదస్సులో రజినీకాంత్ అవగాహన లేకుండా మాట్లాడారన్నారు. ఆయన మాటలతో ఎన్టీఆర్ ఆత్మ ఘోషిస్తుందన్నారు. చూడబోతే తనను పొడిగించుకుంటానికే రజినికాంత్‌ను చంద్రబాబు సభకు పిలిపించుకున్నట్లు కన్పిస్తోందన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సభలో రజనీకాంత్ ఆయన గురించి ప్రస్తావించింది చాలా తక్కువన్నారు. చంద్రబాబును పొగిడిందేక్కువన్నారు. రజనీకాంత్‌తో చంద్రబాబు అబద్ధాలు చెప్పించారన్నారు. ఎన్టీఆర్ గురించి చంద్రబాబు ఏమన్నారో, రజనీకాంత్‌కు వీడియోలు ఇస్తానన్నారు. ఎన్టీఆర్‌పై దారుణంగా కార్టూన్‌లు వేసి అవమానించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రజనీకాంత్‌కు తెలుగు రాష్ట్రం, రాజకీయాలపై అవగాహన లేదన్నారు. రజనీకాంత్ వ్యాఖ్యలతో ఎన్టీఆర్ ఆత్మక్షోభిస్తుందన్నారు. ఎన్టీఆర్ అభిమానులను బాదపెట్టేలా రజినీకాంత్ మాట్లాడారన్నారు. చంద్రబాబు లేనప్పుడే హైదారాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. విదేశాల్లో తెలుగువారు ఉద్యోగాలు పొందడానికి కారణం వైఎస్సార్ అన్నారు. ఇందుకు చంద్రబాబు కారణం కాదని రజినీకాంత్ తెలుసుకోవాలన్నారు. ఆయన రాజకీయాలు మాట్లాడను అంటునే తెలియని అంశాలు చెప్పి జనంలో అభాసు పాలయ్యారన్నారు. చంద్రబాబు ఎంతమంది రజినీకాంత్‌లతో అబద్ధాలు చెప్పించుకున్నా, జనం ఆయనను తిరిగి ముఖ్యమంత్రిని చేయరన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌కు విశేష జనాదరణ ఉందన్నారు. ఆయనకు అంత ప్రజాభిమానం ఉంది కాబట్టే చంద్రబాబు పొత్తుల కోసం ఆరాటపడుతున్నారన్నారు. జగన్‌కు ఉన్న ఫాలోయింగ్‌ను చూసి అక్కసుతో సభలో ఒళ్ళు మరిచి, సభ్యతారాహిత్యంతో చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు.



## బిసి జనాభా గణన సిఎం జగన్ మంచి నిర్ణయం

### పలు భాషల చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నా : సినీనటుడు సుమన్

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిసి జనాభా గణన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం మంచి పరిణామమని సినీ నటుడు సుమన్ అన్నారు. సినీ పరిశ్రమలో 45సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ప్రస్తుతం పలు భాషల చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నానన్నారు. రాజకీయాల్లోకి వచ్చే విషయంపై ఎన్నికల సమయంలోనే స్పష్టత ఇస్తానని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ విభజన సమయంలో టిఆర్ఎస్‌కు మద్దతిచ్చానని, తెలంగాణా అభివృద్ధికి మరో ఐదు సంవత్సరాలు కాలం కావాలన్నారు. బిజెపి నుంచి బయటకు వచ్చానని, మళ్ళీ బిజెపిలోకి వెళ్ళే అవకాశం లేదని ఆయన ఖరాఖండిగా తేల్చిచెప్పారు. శనివారం ఉదయం అభిమానులతో కలసి నటుడు సుమన్ తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తన పట్ల, ప్రభుత్వ విధానాల పట్ల నమ్మకం ఉంచినందుకు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీటరు వేదికగా ధన్యవాదాలు తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వేలో 1.45 కోట్లు కుటుంబాలకు వైఎస్సార్సీపీ కార్యకర్తలు వెళ్ళారు, వారి విజ్ఞప్తి అదేస్థాయిలో స్పందించి సీఎం జగన్‌కు మిస్డ్‌కాల్ చేసారు. ఈ అంశాలను సీఎం జగన్ తన ట్వీట్‌లో ప్రస్తావిస్తూ దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని భారీ మెగా పీపుల్స్ సర్వేగా జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిలిచింది, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా విజయవంతం చేసిన రాష్ట్ర ప్రజలకు, వైఎస్సార్‌సీపీ క్యాడర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలన, ప్రభుత్వ విధానాలపై అంచలమైన నమ్మకాన్ని ఉంచి ఫోన్లు చేసి మద్దతు తెలిపిన 1.16 కోట్లు కుటుంబాలకు, పార్టీ క్యాడర్ ధన్యవాదాలు అంటూ సీఎం ట్వీట్ చేసారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు దేవుని దయ, మీ చల్లని ఆశీస్సులు ఎప్పుడు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని ట్వీటరులో స్పష్టం చేసారు.

## కార్మికులు సమ్మెకు వెళ్లినా పారిశుధ్యంకు డోకా లేదు

### జీతాలు ఇవ్వకపోవడం సబబుకాదు: బిజెపి నేత వాకాటి నారాయణరెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** సులభ్ కాంట్రాక్టు కార్మికులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా సమ్మెకు వెళ్ళడం మంచి పద్ధతికాదని, ఆరునెలలుగా కాంట్రాక్టు సంస్థలు జీతాలు ఇవ్వకపోవడం సబబుకాదని బిజెపినేత వాకాటి నారాయణరెడ్డి అన్నారు. తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె చేయడం మంచిదికాదని, కార్మికులు జీతాల అంశాన్ని టిటిడితో చర్చించి నిర్ణయం తీసుకునిఉంటే బాగుండేదన్నారు. 1,600మంది కార్మికుల సమ్మెతో తిరుమలలో పారిశుధ్యం ఢోకా లేకుండా పరిశుభ్రతకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని అభినందించారు. శనివారం ఉదయం ఆయన శ్రీవారి ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జెఇఇ మెయిన్-2023లో కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థుల అఖండ విజయం

హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023లో ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో మొదటి 10 లోపు 3 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు సాధించారు. డి ఫణీంద్రనాథ్‌రెడ్డి ఆలిండియా 5వ ర్యాంక్, ఆర్ గ్రేస్ ఏజెంల్‌బాయ్ 5వ ర్యాకర్, ఎం అవినాష్ కుమార్ 10వ ర్యాంక్ సాధించారు. మొదటి 100లోపు వివిధ కేటగిరీల్లో 5, 5, 10, 12, 15, 18, 29, 32, 42, 47, 61, 70, 70, 72, 75, 77, 88, 88 వంటి 18 ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

# గెలుపు బాట పట్టిన సన్‌రైజర్స్

### ఢిల్లీని సొంతగడ్డపై ఓడించిన ఆరెంజ్ ఆర్మీ

### తొమ్మిది పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** సన్‌రైజర్స్ హైదరాబాద్ 2023 ఐపిఎల్‌సీజన్‌లో మరోసారి ప్రతీకారం తీర్చుకుంది. వారంలోనే తన లెక్క సరిచేసింది. సోమవారం ఓడిన ఓటమికి శనివారం లెక్కలుచూపించింది. ఢిల్లీ కేపిటల్స్‌ను తొమ్మిది పరుగుల తేడాతో చిత్తుచేసింది. 198 పరుగుల భారీ టార్గెట్‌తోబరిలోకి దిగిన ఢిల్లీ కేపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 188 పరుగులుచేసింది. ఢిల్లీకేపిటల్స్ బ్యాటర్లతో ఫిలిప్ సాల్ట్ 35 బంతుల్లో 59 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లుకూడా రాబట్టాడు. మిచెల్‌మార్ష్ 39 బంతుల్లో 63 పరుగులుచేసాడు. ఒకఫోర్, ఆరుసిక్సర్లు సాధించాడు. అర్థసెంచరీలతో వీరు సత్తాచాటినా ఢిల్లీని గెలిపించుకోలేకపోయ3ఆరు. చివరిలో అక్షర్‌పటేల్ 14 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. పటేల్ మెరుపులు మెరిపించినా ఫలితం లేకపోయింది. మయాంక్ మార్కండే నాలుగు ఓవర్లలో కేవలం 20 పరుగులిచ్చి రెండు వికెట్లతో దుమ్మురేపాడు. భువీ, అకిల్ హుస్సేన్, నటరాజన్, అభిషేక్‌శర్మ తలా ఒక వికెట్ తీసారు. 198 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ కేపిటల్స్‌కు భారీ షాకిచ్చాడు. భువనేశ్వర్‌కుమార్ ఢిల్లీ కేపిటల్సన కెప్టెన్ డేవిడ్ వార్నర్‌ను డకౌట్‌చేసాడు. దీనితో ఖాతా ఏమీ తెరవకుండానే ఢిల్లీ తొలివికెట్‌కోల్పోయింది. అయితే వార్నర్ వికెట్‌తీసిన ఆనందం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఎంతోసేపునిలవలేదు. మరో ఓపెనర్ ఫిలతిప్ సాల్ట్ మిచెల్ మార్ష్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. ఈ ఇద్దరూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. సాల్ట్‌ఫోర్లతో దడదడలాడించగా మార్ష్‌సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఈ క్రమంలో ఫిలిప్ సాల్ట్, మిచెల్‌మార్ష్‌లు ఇద్దరూ అర్థసెంచరీలు పూర్తిచేసారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి మార్కండే బ్రేకులు వేసాడు. 35 బంతుల్లో 59 పరుగులుచేసిన సాల్ట్‌ను అద్భుతమైన క్యాచ్‌తో పెవిలియన్ బాటపట్టించాడు. దీనితో 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే సాల్ట్ ఔట్ అవగానే ఢిల్లీ బ్యాటింగ్ లయతప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ముందు మనీష్ పాండే ఒకపరుగుమాత్రమేచేసి అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత 63 పరుగులుచేసిన మిచెల్‌మార్ష్‌ను అకిల్ హొస్సేన్ పెవిలియన్ బాటపట్టించాడు. తర్వాత ప్రియం గార్గ్ 12 పరుగులుచేసి మార్కండే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 140 పరుగులకే ఐదు వికెట్లు ఢిల్లీ నష్టపోయింది. ఇక నాలుగు ఓవర్లలో 57 పరుగులుచేయాల్సినపరిస్థితి ఢిల్లీకి ఏర్పడింది. ఇక నటరాజన్ బౌలింగ్‌లో తొమ్మిదిపరుగులుచేసి ఐట్ అయ్యాడు. చివరిలో అక్షర్‌పటేల్‌మెరుపులుమెరిపించినా అప్పటికే ఆలశ్యం అయింది. అంతకుముందుసన్‌రైజర్స్ భారీ స్కోరుసాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆరెంజ్ ఆర్మీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 197 పరుగులుచేసింది. అభిషేక్‌శర్మ 36 బంతుల్లో 67 పరుగులు చేసాడు. 12ఫోర్లు ఒక సిక్స్‌సాధించి సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్ 27 బంతుల్లో 53పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. రెండుఫోర్లు నాలుగు సిక్సర్లు మెరుపులుమెరిపించాడు. అబ్దుల్‌సమద్ 21 బంతుల్లో 28 పరుగులతో రాణించాడు. మిచెల్‌మార్ష్ నాలుగు వికెట్లతో దుమ్మురేపాడు. ఇషాంత్‌శర్మ, అక్షర్‌పటేల్‌లకు చెరొకవికెట్ దక్కింది. ముందు ప్రారంభంలోనే మయాంక్ అగర్వాల్ నిరాశ పరిచాడు. ఐదు పరుగులేచేసి ఇషాంత్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్‌శర్మ మాత్రం ఇరగదీసాడు. దుమ్మురేపే బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మరో ఎండ్‌లో ఆతనికి వేరే బ్యాటర్లు సహకరించకపోయినా అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. అయితే రాహుల్‌త్రిపాఠి పది పరుగులుచేసి మిచెల్‌మార్ష్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. కెప్టెన్ మార్క్రమ్‌కూడా అంతగా ఆకట్టుకోలేదు. కేవలం ఎనిమిదిపరుగులుచేసి మిచెల్‌మార్ష్ బౌలింగడ్‌లోనే వెనుదిరిగాడు. మిడిలార్డర్‌లో దిగిన హ్యారీబ్రూక్ మరోసారి నిరాశపరిచాడు. మిచెల్‌మార్ష్ బౌలింగ్‌లో డకౌట్ అయ్యాడు. మరో ఎండ్‌లో అభిషేక్ తనషోను కొనసాగించాడు. ఈక్రమంలో 25 బంతుల్లోనే అర్థసెంచరీ పూర్తిచేసాడు. అర్థసెంచరీ తర్వాతకూడా క్లాసీ షాట్లతో అలరించాడు. అయితే అభిషేక్‌శర్మ జోరుకు అక్షర్‌పటేల్‌బ్రేకులు వేసాడు. 36 బంతుల్లో 67 పరుగులు చేసిన అభిషేక్‌శర్మ వార్నర్‌కి క్యాచ్ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో 109పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయింది. హైదరాబాద్‌జట్టు హెన్రిచ్‌క్లాసెన్, అబ్దుల్‌సమద్ ఆరోవికెట్‌కు కీలక భాగస్వామ్యం తెచ్చారు. క్లాసెన్, అబ్దుల్‌సమద్ ఇద్దరూ ఫోర్లు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఈ క్రమంలో ఆరోవికెట్‌కు 50 పరుగులు తెచ్చారు. ఈ భాగస్వామ్యాన్ని మిచెల్‌మార్ష్ విడదీశాడు. 21బంతుల్లో 28 పరుగులుచేసిన సమద్ మార్ష్ బౌలింగ్‌లో సాల్ట్‌కి క్యాచౌట్ అయ్యాడు. చివరిలో క్లాసెన్‌తోపాటు అకీల్ హొస్సేన్ తన జోరు చూపించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ స్కోరును నమోదు చేసింది.

# విజయ్ అంటోనీ 'బిచ్చగాడు-2' ట్రైలర్



2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంతోనీ.. ఈ మూవీతో తెలుగులో తిరుగు లేని మార్కెట్ క్రియేట్ అయ్యింది.. ఈచిత్రానికి సీక్వెల్ ప్రకటించినపుడు తమిళ్‌తోపాటు తెలుగులోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ మధ్య విడుదలైన పాటలు ఈ హైప్‌ను మరింత పెంచాయి.. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కన్పిస్తోంది. కంప్లీట్ కమర్షియల్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా కన్పిస్తూనే ఉంది.. ముఖ్యంగా విజయ్ అంటోనీ యాక్షన్ ఎపిసోడ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి.ఇక ట్రైలర్‌ను గమనిస్తే భారతదేశంలోని 7వ అత్యంత సంపన్నుడైన విజయ్ గురుమూర్తిగా విజయ్ అంటోనీ కన్పిస్తున్నారు.. అందుకు సంబంధజంచిన ఎస్టాబ్లిష్‌మెంట్‌షాట్స్ అన్నీఅదిరి పోయాయి.. ఓ రేంజ్‌లోపరిచయమైన విజయ్ తర్వాత విమాన ప్రమాదానికి గురవుతాడు.. అందు కు కాకరణం యాంటీ బికిలీ అంటూ మళ్లీ విజయ్ ఆంటోనీనే పరిచయంచేయటం సినిమాపై అంచనాలను పెంచుతోంది.. విజయ్ గురుమూర్తి మరణానికి సంబంధించిన సన్నివేశాలు. యాంటి బికిలీ ఎంట్రీ కోర్టు డ్రామా ఇవన్నీ భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి.. విజయ్ అంటోనీ సరసన కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మే19న విడుదల చేయబోతున్నట్టు ట్రైలర్‌లోనే అనౌన్స్ చేశారు. అంటే ఈ సమ్మర్‌లో బిచ్చగాడు 2తో ఆడియెన్స్ మరో ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చూడబోతున్నారని చెప్పొచ్చు.

# ఆశిష్ 'సెల్ఫిష్' ఫస్ట్‌సింగిల్



తొలి చిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్న యంగ్ హీరో ఆశిష్ రెడ్డి, నూతన దర్శకుడు కాశీవిశాల్ దర్శకత్వంలోసుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియే షన్స్ నిర్మిస్తున్నచిత్రం సెల్ఫిష్..తో వస్తున్నారు.. ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో తన నిర్లక్ష్య వైఖరిని చూపించటం గమనించ వచ్చు.. మిక్కీ జె.మేయర్ స్వరపరిచిన దిల్ ఖుష్ పాటను మే 1న ఆశిష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేస్తున్నా రు.. పోస్టర్‌లో ఫ్యాషన్ స్పోర్టింగ్ షేడ్స్‌లోకన్పిస్తున్నారు. ఇందులో ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పించనున్నారు. ఆయన జీవితం లోని తీపిని మాత్రమే కోరుకుం టాడు.. ఈచిత్రంలో ఇవానా హీరోయిన్‌గా నటిస్తోంది.. హర్షిత్‌రెడ్డి, అశోక్ బండ్రెడ్డి, సహనిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది..

# జాన్వీ అందాలతో కవ్వింత





అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జన్వీకపూర్ టాలెంట్ తెలియంది కాదు. చేసింది కొన్ని సినిమాలే అయిన స్టార్‌స్టేటస్ అనతికాలంలోనే సొంతం చేసుకుంది.. జాన్వీ కొత్త ఫొటో ఒకటి ఇపుడు ఇన్‌స్టాని షేక్ చేస్తోంది.... అందులో జాన్వీ అచ్చంగా క్లబ్ డ్యాన్సర్ ఆహార్యంలో కన్పిస్తోంది.. ఓసారి ఆ ఫొటోను పరిశీలిస్తే. ఇట్టే తెలుస్తోంది.. అమె అందాలు అన్నీ కొత్త జాన్వీని పరిచయం చేస్తున్నట్టుగా ఉన్నాయనే కామెంట్లు విన్పిస్తున్నాయి.. దీంతో కుర్రాళ్ల కంటికి నిద్ర పట్టటం లేదంటూ కామెంట్లు వస్తున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో కాకపుట్టిస్తున్నాయి.. అమ్మడు ఏ సినిమాలోనైనా క్లబ్ డ్యాన్సర్ పాత్ర పోషిసు ందా... లేక ఫ్యాషన్ ఎంపికలో భాగంగా ఇలాంటి దుస్తుల్లో దూరిపోయిందా? అంటూ కామెంట్లు పెడుతున్నారు.. కెరీర్ విషయానికనొస్తే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే..

న్యూ ఫొటోషూట్: జాక్వెలిన్ ఫెర్నాండెజ్





# 'ఆదిపురుష్' నుంచి సీతగా కృతిసనన్

భారత ఇతిహాసాల్లోనే అత్యంత గౌరవించదగిన మహిళా సాధ్వి సీత.. ప్రస్తుతం ఆదిపురుష్‌తో ప్రభాస్ కృతిసనన్ జంటగా రామాయణ గాధను తెరకెక్కించారు ఔం రౌత్,,సీతా నవమి సందర్భంగా అంకితభావం, నిస్వార్థత, శౌర్యం స్వచ్ఛతకు ప్రతిరూపం జానకి కృతిసనన్ నటించిన జానకి మంత్ర ముగ్ధమైన రూపంతో ఉన్న మోషన్ పోస్టర్‌తోపాటు రామ్ సియా రామ్ ఆడియో టీజర్‌ను విడుదలచేశారు.. జానకి పాత్రలో కృతిసనన్ స్వచ్ఛత, దైవత్వం మరియు ధైర్యాన్ని రాఘవ్ భార్యగా సూచిస్తుంది.. రాం సియా రామ్ ట్యూన్ జానకికి రాఘవ పట్ల ఉన్న అచంచలమైన భక్తిని తెలియజేసేలా ఉంది.. ఈపాట ప్రేక్షకులను ఆధ్యాత్మికత, భక్తి ప్రపంచానికి తీసుకెళ్తుంది.. ఈ గీతాన్ని సచేత్ పరంపర స్వరపరిచారు.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్‌ను టిసిరీస్ భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్ నాయర్‌తో పాటు యువి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు. ఈఏడాది జూన 16న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'ఉగ్రం' హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్

**'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్,ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. 00టమే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ఉగ్రం విశేషాలను దర్శకుడు విజయ్ కనకమేడల మీడియాకు వివరించారు.**

**ఉగ్రం ఎలా మొదలైంది?**

నాంది మొదటి షెడ్యూల్ అయిన తర్వాత లాక్‌డౌన్ వచ్చింది. 6 నెలలుఖాళీగా కూర్చున్న సమయంలో ఉగ్రం కథ చేసుకున్నాను.. ఈ కథ నరేష్‌గారికి అయితే బాగుంటుందని అన్పించింది.. ఆయన ఎమోషన్స్ చేశారు. కానీ పూర్తి రౌద్ర రసంతోచేయలేదు.. ఇది ఆయనకు కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయనకి కథ చెబితే నచ్చింది.. తర్వాత కథపై ఆరు నెలలు పరిశోధన చేశాం.. నరేష్‌గారి ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం తర్వాత ఉగ్రం మొదలు పెట్టటం జరిగింది



**మిస్సింగ్ సబ్జెక్టుపై కథ చేయటానికి కారణం?**

నాంది సమయంలోనే దీనిపై ఆలోచన ఉంది.. నిత్యం మిస్సింగ్ వార్తలు కన్పిస్తూనే ఉన్నాయి.. తెలంగాణ హైకోర్టు కూడ మిస్ అవుతునన వారు ఏమవుతున్నారో నివేఇక ఇవ్వమని పోలీసు శాఖను కోరినట్టు ఒక ఆర్టికల్ చదివాను. ఈ అంశంపై తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల్లోబాధ ఎలా ఉంటుందనే దానిపై కథచేస్తే బాగుంటుందని అన్పించింది.

**నాంది సినిమానే నరేష్ ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది.. ఇపుడు ఉగ్రంలో కూడ పూర్తిమాస్‌ఎలిమెంట్స్‌తో చేయాలనే నమ్మకం ఎలా వచ్చింది?**

ఇందులో నాది కంటే ఎక్కువ ఎమోషన్స్, మాస్, ఇంటెన్స్ ఉంటుంది.. ఒక పోలీసు అధికారి పాత్ర తీసుకున్నాం కాబట్టియాక్షన్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. ఉగ్రం మాంచి యాక్షన్ థ్రిల్లర్.. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ ఉంటాయి...

**మిర్నా మీనన్‌ని హీరోయిన్‌గా ఎంపిక చేయటానికి కారణం?**

ఇందులో హీరోయిన్ కాలేజీ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో కన్పించాలి.. మిర్నా చేసిన గతసినిమాలు చూశాను. ఆడిషన్‌కి పిలిచి సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాన్ని ఇచ్చి నటించమన్నాం.తను చాలా చక్కగా చేసింది.. ఆ పాత్రకు సరైన ఎంపిక అని భావించి ఆమెను సెలక్ట్ చేశాం..

**ఈచిత్రం కోసం నరేష్ ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?**

కథ చెప్పినపుడే అందులో సీరియస్ నెస్ ఆయనికి అర్థమైపోయింది.. ఆయన గెటప్, బాడీ లాంగ్వేజ్ ఎలా ఉండాలో క్లారిటీ వచ్చింది.. దీనికి సిక్స్ ప్యాక్ బాడీ పెంచాల్సి అవసరం లేదు.. అయితే స్టిఫ్‌గా ఉండటానికి కొన్ని వర్కవుట్లు చేయటం, కాన్ఫిడెంట్‌గా మాట్లాడటం.. ఇవన్నీ షూటింఘ్‌కి ముందే చర్చించుకున్నాం.. ఇక యానక్షన్ సీన్స్ విషయానికొస్తే ముందే రిహార్సల్స్ చేశాం... యాక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.

**ఉగ్రంలో సోషల్ ఎలిమెంట్స్ ప్రస్తావన ఉంటుందా?**

సినిమాలో కొంత సోషల్ ఎలిమెంట్స్ గురించి చెప్పటం నాకు ఇష్టం... అయితే ఇది కూడ కమర్షియల్‌గానే ఉంటుంది

**పోలీసు కథలపై మీకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందా?**

నాంది పోలీసు కథ కాదండి.. అందులో ఒక పాత్రగానే ఉంటుంది. సామాజిక అంశాలు తీసుకోవటం వలన పోలీసులు, లాయర్లు, రాజకీయ నేతలు భాగమవ్వటం వలన ఆ పాత్రలు వస్తుంటాయి.. కానీ ప్రత్యేకంగా ఏమీ కాదు.

**షైన్‌స్క్రీన్స్ ప్రొడక్షన్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిర్మాతల గురించి ఎంత చెప్పినా తక్కువే.. బడ్జెట్ విషయంలో ఎక్కడారాజీపడకుండా క్వాలిటీ కోసం చాలా సపోర్ట్ చేశారు.. బాగా ఖర్చుపెట్టారు. బాగా ప్రమోట్ చేస్తున్నారు.

**కొత్త కథలపై పనిచేస్తున్నారా?**

నాగచైతన్యగారి కోసం ఓ కథ అనుకుంటున్నాం.. చాలా మంచి సోషల్ డ్రామా.. ఇంకొన్ని కథలు ఉన్నాయి.

# నాని మూవీ సెట్‌లో బ్యూటీ జాయిన్

నాచురల్ స్టార్ నాని ల్యాండ్ మార్క్ 30వ చిత్రం షూటింగ్ నూతన దర్శకుడు శౌర్యన్ దర్శకత్వంలో శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం గోవాలో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో కథానాయిక... తాజాగా శ్రుతిహాసన్ ఈ చిత్రంలో ఓ కీలకపాత్రలో నటిస్తు న్నారని మేకర్స్ ప్రకటించారు.. ఈ ఏడాది ఆరంభంలో బ్లాక్ బస్టర్ వీర సింహారెడ్డితో అలరించిన శ్రుతిహాసన్ ఇవాళ గోవాలో షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. ఈ లెంగ్తీషెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా కోటి పరుచూరి సిఇఒగా వ్యవహ రిస్తున్నారు..



**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్‌ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీమంచి శకునములే.. మిత్ర వింద మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచింది.. మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో కథానాయిక మాళవిక నాయర్ మీడియాతో మాట్లాడింది..**



**అన్నీ మంచి శకునములే..లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు నేనుచేసిన పాత్రలు కొంచెం సున్నితత్వంలోనే ఉంటాయి. కానీ అన్నీ మంచి శకునములే లో మాత్రం కొంచెం భిన్నంగా ఉంటుంది. నా పాత్ర చాలా ఆర్గనైజ్‌గా ఉంటుంది. ధైర్యం, కోసం స్పష్టంగా ప్రదర్శించే పాత్ర.. అన్నీ తన చేతిలో ఉండాలనుకునే పాత్రలో కన్పిస్తా.

**ఇందులోమీ పాత్ర నిజజీవితంలో ఎవరికైనా సిమిలర్‌గా ఉంటుందా?**

ఎవడే సుబ్రహ్మణ్యంలో నా ఆనంది పాత్ర ప్రియాంకా గారికి దగ్గరగా ఉంటుంది.. తను హిప్పీ ఫ్రీ ఫ్లోయింగ్ , స్వప్నగారు మాత్రం చాలా ఆర్గనైజడ్ లీడర్.. ఇందులో పాత్ర స్వప్నగారికి దగ్గరగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్ అనుభవాలు చెప్పండి?**

కూనూర్ హిల్ స్టేషన్‌లో చాలా భాగం షూట్ చేశాం... దాదాపు నెల రోజులు అక్కడే ఉన్నాం.. రాజేంద్రప్రసాద్‌గారు, గౌతమిగారు., నరేష్‌గాఉ, వాసుకి ఇలా చాలా మంది అనుభవజ్ఞులైన నటులతో కలిసి నటించటం వారితో సమయం గడపటంచాలా మంచిఅనుభూతి... సినిమా గురించే కాకుండా చాలా అంశాలు గురించి మాట్లాడుకునేవాళ్లం..

**ఫారిన్‌లొకేషన్స్‌లో షూట్ చేశారు. మీ లుక్‌కూడ హాలీవుడ్ హీరోయిన్‌లా ఉంది.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకుంటారు?**

థాంక్స్.. మా పేరెంట్స్ చాలా గర్వపడతారు.. (నవ్వుతూ).. లుక్ పరంగా నేను పెద్దగా ఏమీచేయను.. డైట్ చూసుకుంటాను.. ఈ లుక్‌కి కారణం జెనిటిక్స్ అని నమ్ముతాను.. నిజాయితీగా ఉండటానికి ప్రయత్నిస్తాను.

**నటిగా మీ గోల్స్ ఏంటి?**

ఒక యాక్షన్ సినిమాచేయాలనిఉంది. అది నాకు చాలా ఇష్టం.

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

డెవిల్ సినిమాలో ఆసక్తికరమైన పాత్ర చేస్తున్నాను.

# స్టీల్ ప్లాంట్ పోరాటం..'ఉక్కు సత్యాగ్రహం'

గతంలో సర్దార్ చిన్నపరెడ్డి, అయ్యప్ప దీక్ష, ప్రత్యూష, ప్రశ్నిస్తా వంటి హిట్ చిత్రాలతోపాటు 52 చిత్రాలునిర్మించిన సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఉక్కు సత్యాగ్రహం.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతోంది.. ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది... ఇటీవల చివరి షెడ్యూల్ పూర్తయింది.. విశాఖలో ఆర్‌కే బీచ్, అరిలోవా




, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియోస్‌ల్లో తాజా షెడ్యూల్‌ను పూర్తిచేశారు.. ప్రజా గాయకుడు గద్దర్ కీలకపాత్ర పోషించారు. ఈచిత్రంతో పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. ప్రసన్నకుమార్, వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమా గురించిహీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడారు.. స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల నేపథ్యంతో ఈచిత్రం ఉంటుందన్నారు.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ జెఎసి చైర్మన్ అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కెఎస్ఎన్‌రావుతోపాటు యూనియన్ లీడర్లు , ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈచిత్రంలో నటించారు. రియాలిటీకి దగ్గరగా ఉంటుందన్నారు. అతి త్వరలో ఆర్కే బీచ్‌లో ప్రీరిలీజ్ వేడుక జరుగుతుందన్నారు.



## ప్రధాని నరేంద్రమోడీకి జనసేనాని అభినందన

### "మన్ కీ బాత్" 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు అత్యంత చేరువైన ప్రధాని నరేంద్రమోడీ రేడియో ద్వారా నిర్వహిస్తున్న "మన్‌కీ బాత్" కార్యక్రమం ఈనెల 30 ఆదివారంతో 100 ఎపిసోడ్స్ పూర్తి చేసుకుంటుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్వీటరు ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో "సేవా పరమో ధర్మ" అన్న మాటలు మనసును హత్తుకునే విధంగా ఉంటాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 2014 అక్టోబరు3న ప్రారంభమైన ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగడం అభినందనీయమన్నారు. ప్రధానితో పాటు కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు. మన్ కీ బాత్ కార్యక్రమం ఇలాగే కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 100 కోట్ల మంది ఈ కార్యక్రమం విన్నారన్నారు. వారందరిలో ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం మరింత విజయవంతం కావాలన్నారు.

## అవినాష్ అరెస్టుకు అడ్డంకులు తొలగాయి

### పులివెందుల అసెంబ్లీస్థానం టిడిపిదే: ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిన్నాన్న, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టుకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోయాయని టిడిపి ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసులో సిబిఐ చట్ట ప్రకారం తనపని తానుచేసుకెళుతుందన్నారు. సిఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలోనూ ఎమ్మెల్సీ ఓట్లు టిడిపికే వచ్చాయన్నారు. టిడిపి తదుపరి టార్గెట్ పులివెందుల అసెంబ్లీసీటును కైవశం చేసుకోవడమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఎమ్మెల్సీ విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

## పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

### తీవ్రమైన నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి: ఎస్పీ అన్బురాజన్




**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా, నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు.

## ఫైబర్‌బోట్ల తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

### రూ.12 లక్షల వరకు ఆస్తినష్టం

**యానం, (తాళ్లరేవు), ఏప్రిల్ 29, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు బైపాస్ రహదారి సుబ్బరాయుని దిమ్మ సమీపంలోని జీసస్ కింగ్ ఫైబర్ రిపేరింగ్ యూనిట్లో శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. గుత్తుల శ్రీనివాస్‌కు చెందిన ఈ తయారీ కేంద్రం పూర్తిగా దగ్ధమైంది. మెటీరియల్తో పాటు సుమారు 42కి పైగా చెరువులకు ఉపయోగించే ఫైబర్ బోట్లు అగ్నికి ఆహుతయాయి. స్థానికులు మంటలార్పేందుకు ప్రయత్నించి అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక వాహనాలకు సమాచారం అందించారు. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. కాకినాడ జగన్నాథపురం నుంచి ఫైర్ వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఫైబర్ యూనిట్ పై నుంచి హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండటం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనాకు వచ్చారు.

# శ్రీకాళహస్తిలో జగనన్న పాలనకు తిరుగులేదు

### ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యువనాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి తిరుగులేదని అలాగే ముఖ్యమంత్రి జగనన్న పాలనకు ఎదురులేదని ప్రజలు ప్రభుత్వ పక్షాన ఉన్నారని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శనివారం ఇక్కడ పది రోజుల పాటు పార్టీ ఆదేశాల మేరకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి నిర్వహించిన 'జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాలు ముగింపు సందర్భంగా సంబరాలుమిన్నుముట్టాయి. ఉదయం నుంచి పట్టణంలో పార్టీజెండాలు రెపరెప లాడాయి. వైకాపా కార్యకర్తల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంది. పది రోజుల పాటు నిర్ణీత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రచారంనిర్వహించారు. జగనన్న పాలనలో అభి వృద్ధికార్యక్రమాలకు సంబంధించిన స్టిక్కర్లను అంటించే కార్యక్రమాలు చేపట్టారు.

**వైయస్ఆర్ విగ్రహానికి నివాళులు: ర్యాలి:**
శ్రీకాళహస్తిలోని కూడలి ప్రాంతంలో వైయస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలతో అభిషేకించారు. తరువాత పూల మాలలతో ముస్తాబు చేసారు. ఈ కార్యక్రమాలు అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజూరుతారక శ్రీనివాసులు మాట్లాడుతూ శాసనసభ్యుని చొరవతో శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా రెండేళ్ల పాటు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఆకర్షణీయంగా నిర్వహించామన్నారు. అంతేకాక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇక నియోజకవర్గంలో జగనన్నచొరవతో ఆర్థికాభివృద్ధిలోభాగంగా ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. నాడు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ప్రజారంజకంగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించారని నేడు ఎపిని శ్రీకృష్ణదేవరాయల్లా జగనన్న పరిపాలిస్తున్నా రని వివరించారు.

**మోటార్‌సైకిల్ ర్యాలి:**
శనివారం వైకాపాసారథ్యంలో భారీఎత్తున వైఎస్సార్సీ ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు మోటార్‌సైకిల్ ర్యాలిని నిర్వహించారు. వైయస్ఆర్ సర్కిల్ నుంచి సినిమావీధి, నగరి వీధి, బజారు వీధి, తేరువీధి, రామసేత వంతెనల మీదుగా పార్టీకార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ పార్టీ కార్యలయంలో సంబరాలు జరుపుకున్నారు.

## అభయ వెంకటేశ్వరునికి విశేషాలంకారాలు

### శివయ్య దర్శనానికి నిరీక్షణ, శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు. రాహుకేతు దోషనివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహు కేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహు కేతుదోష నివారణపూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**
దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూ లైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వ రునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

## కోఆర్డినేటర్ పదవికి బాలినేని రాజీనామా

### ప్రకాశం జిల్లాలో రాజకీయ ప్రకంపనలు



**ఒంగోలు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమీప బంధువు, మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పదవికి శనివారం రాజీనామా చేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బాలినేని రాజీనామా వ్యవహారం పెద్ద సంచలనం అయ్యింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో బాలినేని రాజీనామా వ్యవహారం అన్ని వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధానంగా ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పదవి నుండి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్‌గా నియమించడంతో, అదే విధంగా మంత్రి వర్గ విస్తరణలో బాలినేనికి మంత్రి పదవి దక్కకపోవడం, ఇటీవల సిఎం జగన్ మార్కాపురం వచ్చిన సందర్భంగా ప్రొటోకాల్ లేదని అవమానించడంతో బాలినేని కలతతో రాజీనామా చేశారా అనే చర్చ ఆయన అనుచరుల నుండివినిపిస్తుంది. ప్రధానంగా జిల్లా పార్టీ పరంగా బాలినేని శాసించారు. కాని ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల నుండి వేరే జిల్లాల కోఆర్డినేటర్‌గా నియమించడంతో జిల్లాలో పార్టీపరంగా ప్రాధాన్యత కోల్పోయారన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.
తన జిల్లా కాదని వేరే జిల్లాలకు కోఆర్డి నేటర్‌గా నియమించడం బాలినేనికి జరిగిన అవమా నమే అన్న చర్చ పార్టీ శ్రేణుల నుండి వినిపిస్తుంది. 2019 సంవత్సరంలో జిల్లా నుండి బాలినేని శ్రీనివాసరెడ్డికి, వైపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్‌కు సిఎం మంత్రిపదవులు కట్టబెట్టారు. అయితే విస్తరణలో బాలినేనిని తప్పించి ఆదిమూలపు సురేష్‌కు తిరిగి మంత్రి పదవిని కట్టబెట్టారు. ఆ సమయంలో కూడా తీవ్ర అసంతృప్తిని బాలినేని వ్యక్తంచేశారు.
అదే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం వచ్చిన సందర్భంగా బాలినేనికి అధికారులు ప్రొటోకాల్ పాటించకపోవడంతో రాజకీయంగా పెనుదుమారం రేపింది. ప్రొటోకాల్ విషయాన్ని అవమానకరంగా భావించిన బాలినేని మార్కాపురం నుండి ఒంగోలుకు వస్తున్న సమయంలో స్వరంగా ముఖ్యమంత్రి జోక్యంచేసుకుని బాలినేనిని సభకు రప్పించడం జరిగింది. దీంతో బాలినేని అలకపాన్పు వీడారన్న సమయంలో తిరిగి పార్టీ పదవికి రాజీనామాచేస్తూ బాంబుపేల్చారు. ఇదిలా ఉండగా రానున్న ఎన్నికల్లో తన కుమారుడు ప్రణీత్‌రెడ్డిని పోటీ చేయించాలన్నా ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి గత సంవత్సరం నుండి నియోజకరవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూవచ్చారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకం కావడంతో కుమారుడి స్థానంలో మీరే పోటీ చేయాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రణీత్‌రెడ్డి రాజకీయాలకు కొంత దూరంగా ఉండటం జరుగుతుంది. ఇలా ఉండగా బాలినేని వియ్యంకుడు భాస్కరరెడ్డితోపాటు బాలినేనిపై కూడా ఆరోపణలు రావడంతో తీవ్రంగా స్పందిస్తూ తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదంటూ ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానం ఇవ్వడం జరిగింది. సౌమ్యుడిగా అందరిని కలుపుకుని పోయే స్వభావం ఉన్న బాలినేని ఈ నిర్ణయం తీసుకోవడంపై ఆయన అనుచరుల్లోనూ, పార్టీపెద్దలల్లో చర్చసాగుతుంది.

## జనసేన సానుభూతిపరులపై దాడులు సరికాదు

### పార్టీ పొలిటికల్ అఫైర్స్‌కమిటీ ఛైర్మన్ మనోహర్



దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం పరావర్శిస్తున్న నాదెండ్ల మనోహర్

**విజయనగరం, ఏప్రిల్ 29 (ప్రభాతవార్త) :** పబ్లిసిటీ పిచ్చితో.. సమాజంలో చీలిక తెచ్చే విధంగా వైఎస్సార్సీ శ్రేణులను రెచ్చగొట్టి గ్రామాలలో కొట్టుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. వైఎస్సార్సీ స్టిక్కర్లను తమ ఇళ్లకు అంటించొద్దన్న తమ పార్టీ సానుభూతిపరులపై ముఖ్యమంత్రి దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తలను శనివారం విజయ నగరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామంలో గత శనివారం గడపగడపకు కార్యక్రమం కోసం వచ్చిన వాలంటీర్లు, వైఎస్సార్సీ ఎంపిపీ, ఇతర నాయకులు తమ పార్టీ సానుభూతిపరులపై దాడులు చేశారని ఆరోపించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి 40 మంది రౌడీలను తీసుకువచ్చి బ్యాట్లు, కర్రలతో దాడులు చేయించారని మనోహర్ మండిపడ్డారు. ప్రభుత్వ పథకాల కోసం వైఎస్సార్సీ నాయకులు భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని, ఆ అవినీతిని ప్రశ్నించినందుకు వైఎస్సార్సీ స్టిక్కర్లను అంటించొద్దన్నందుకు జనసేన శ్రేణులపై దాడి చేశారన్నారు. ఈ దాడిలో 12 మంది గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వాళ్లంతా జనసేన పార్టీ సానుభూతి పరులేనన్నారు. తీవ్రంగా గాయపడిన వారికి జనసేన పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై ఒక విధంగా, దాడికి గురైనవారిపై మరోకవిధంగా కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ మొత్తం ఘటనపై జిల్లా ఎస్పీకి మరోకసారి ఫిర్యాదు చేస్తామన్నారు. దెబ్బలు తిన్నవారంతా వైఎస్సార్సీ కార్యకర్తలని మంత్రి బొత్స సత్యనారాయణ అంటున్నారని, తన సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటనపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు.
బాధితులకు సరైన న్యాయం జరగకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ పై అభిమానం ఉంటే మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పచ్చబొట్లు వేయించుకోవాలని, అంతేకానీ పథకాలు ఆపేస్తామని బెదిరించడం, కాదన్న వారిపై దాడి చేయడం సరికాదన్నారు. జనసేన పార్టీతో సహా ప్రతిపక్షాలంటే జగన్‌కు భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడటం, భయపెట్టడం సరికాదన్నారు. దాడిలో గాయపడిన యువకులపై కేసులు పెట్టడం మంచిపద్దతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జిల్లా నాయకులు గురాన అయ్యలు, లోకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతతో భక్తులకు సేవలందించాలి

### ఆలయంలో వెండివాకిలిదాటాక సాఫీగా దర్శనానికి వెళ్లేలా చూడాలి : టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశ వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనానికి అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, టిటిడి అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు బాధ్యతాయుతంగా భక్తులకు సకల సేవలందించాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి కోరారు. మే 1వతేదీ నుంచి జులై 15వరకు ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడైనా సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు సంబంధితశాఖకు నివేదిక అందజేయాలన్నారు. భక్తులరద్దీ పెరిగితే ఆలయంలోపల మహాద్వారం దాటాక భక్తులు వెండివాకిలినుంచి బంగారు వాకిల్లోకి చేరుకునేవరకు సాఫీగా క్యూలైన్ కదిలేలా చూడాలని ,ఇక్కడ ఇబ్బందులు లేకుండా మరింత సౌకర్యవంతంగా స్వామివారిని దర్శనం చేసుకునే వెసలుబాటు కల్పించేందుకు అనుసరించాల్సిన కార్యాచరణ సిద్దం చేయాలని విశ్రాంత సిఇ రామచంద్రారెడ్డి, విశ్రాంత ఆలయ డిప్యూటీ ఇఒ ప్రభాకర్‌రెడ్డిని కోరారు. వేసవి సెలవులు ఆదివారం నుండి మొదలవుతున్న నేపథ్యంలో వెంకన్న దర్శనానికి తిరుమలకు విశేష సంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున అన్ని విభాగాల అధికారులతో ఇఒ ధర్మారెడ్డి శనివారం మధ్యాహ్నం అన్నమయ్య భవనంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్రికుల అవసరాలకు తీర్చడానికి సంబంధిత అధికారులు 24గంటలూ తిరుమలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జులై 15వరకు డిప్యూటేషన్‌పై వచ్చే సంబంధిత అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారికి విధులు కేటాయించిన ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తూ, సమస్యలు ఉత్పన్నం అయితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## వర్సిటీల్లో శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి పెరగాలి

### హైదరాబాద్ యూనివర్సిటీ విసి ఆచార్య బిజె రావు

### ఘనంగా జరిగిన ఎపి ఎస్ఆర్ఎం రీసెర్చ్ డే



శనివారం ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రీసెర్చ్ డే కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

**మంగళగిరి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల్లోనూ శాస్త్రీయ పరిశోధనా సంస్కృతి అతివేగంగా పెరగాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్ ఆచార్య బిజె రావు సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సునిశిత పరిశీలనా తత్వం పెరగాలని, అప్పుడే సమాజ ఉపయుక్తమైన ఆవిష్కరణలు వెలికి తీసేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. శనివారం ఉదయం ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 16వ రీసెర్చ్ డే కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా జరిగిన సదస్సులో ఆచార్య బిజే రావు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను ఉద్దేశించి ప్రసంగించారు. దేశం కోసం శాస్త్ర సాంకేతిక పరంగా ఏదైనా చేయాలన్న తపన విద్యార్థుల్లో పెరిగితే, ఉత్తమ పరిశోధనలు ఆవిష్కృతమవుతాయంటూ, ఆ దిశగా బోధకులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు కేవలం విద్యార్థులకు విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల వైపు నుంచి ఆలోచించాలని సూచించారు.
సీఎస్ఐఆర్-నేషనల్ ఫిజికల్ లేబోరేటరీ డైరెక్టర్ డాక్టర్ ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, విశ్వ విద్యాలయాల బ్రాండును నిర్మించేది విద్యార్థులేనన్నారు. ఏదేని విశ్వవిద్యాలయం గొప్పదనాన్ని దాని పాత విద్యా ర్థులే ప్రతిబింబిస్తుంటారన్నారు. బోధన, పరిశోధ నల్లో ఎపి ఎస్ఆర్ఎం ముందుండటం సంతోషకర మన్నారు.
వచ్చే ఏడాది కాలంలో యూనివర్సిటీలో రీసెర్చ్ అండ్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొ న్నారు. యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ, గడచిన మూడేళ్లలో కేంద్ర ప్రభుత్వం జాతీయ హైడ్రోజన్ మిషన్, డీప్ ఓషన్ మిషన్, సూపర్ కంప్యూటింగ్ మిషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రోగ్రాములను ప్రవేశపెట్టిందని, వీటిని జయప్రదం చేయడానికి యూనివర్సిటీలు ప్రయత్నం చేయాలన్నారు. ఈ సందర్భంగా వేదికపై రీసెర్చ్ డే సావనీరు ఆవిష్కరించారు.

**విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్**
ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన 30మంది స్కాలర్లు, విద్యార్థులకు బంగారు పతకాలు, 12 మందికి రజిత పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానంచేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్, డీన్లు డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ విష్ణుపథ్, డాక్టర్ రంజీత్ థాపా, రీసెర్చ్ డే కన్వీనర్ డాక్టర్ లక్ష్మీ శిరీష, డాక్టర్ మణికంఠన్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌బికె యూనిట్‌గా ఇ-క్రాప్ నమోదు

### విత్తనాలు, ఎరువుల సరఫరా పర్యవేక్షణకు టాస్క్ ఫోర్సు

### ఎఎబి సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స



శనివారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం ఏప్రిల్29 (ప్రభాత వార్త) :** రైతులు సాగుచేస్తున్న భూమిని వర్గీకరించుకొని కోర్టు కేసులు ఉన్నవితప్ప మిగిలినవన్నీ ఇ-క్రాప్ నమోదు చేయాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈనామ్ భూముల్లో పండించినా, దేవాదాయ, డిఫారం భూముల్లో పండించిన పంట ఉంటే ఇ-క్రాప్ నమోదు కావాలని, రైతు పేరుకు ఎదురుగా పండించే భూమి వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏఎబి అధ్యక్షులు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ రెండు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న భూముల ఇ-క్రాప్ చేయవలసి వస్తే సచివాలయ పరిధిని కాకుండా ఆర్‌బికే పరిధిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఆర్‌బికే పరిధిలో చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ఎరువులు, విత్తనాలను పొసిషన్ చేసుకోవాలని ఆదేశించారు. సరఫరాలో ఎలాంటి తేడాలు జరగకుండా సక్రమంగా జరిగేలా పర్యవేక్షించడానికి ఒక టాస్క్ ఫోర్సు కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సూచించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తోటపల్లి వద్ద ప్రస్తుతం 450 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని ఇఇ రామచంద్రరావు వివరించారు. ఆండ్ర, తాటిపూడిలో కూడా 50 శాతం నీటి నిల్వలే ప్రస్తుతం ఉన్నాయని ఇఇలు తెలిపారు. జూన్ మొదటి వారంలో నీటిని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉండాలని చైర్మన్ ఆదేశించారు. అనంతరం పరిశ్రమ శాఖ వారు ముద్రించిన పట్టుని పెంచుదాం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

# కెకెఆర్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు

## ఏడు వికెట్ల తేడాతో కెకెఆర్‌కు తప్పని ఓటమి




**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 39వ మ్యాచ్ కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే విక్టరీ సాధించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌మూడు వికెట్ల నష్టానికి 17.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. దీనితో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 51పరుగులుచేసాడు. రెండుఫోర్లు ఐదు సిక్సులు కూడా సాధించాడు. కెకెఆర్ బౌలర్లకు శంకర్ చుక్కలుచూపించాడు. శుభమన్‌గిల్ 35 బంతుల్లో 49 పరుగులుచేసి ఎనిమిది ఫోర్లుఊడా బాదాడు. డేవిడ్‌మిల్లర్ 18 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లు ఆయనచేతిలో ఉన్నాయి. హార్ధిక్ పాండ్యా 20 బంతుల్లో 26 పరుగులతోరాణించారు. కెకెఆర్ బౌలర్లలో హార్షిత్ రాణా, ర్సెల్, సునీల్ నరైన్‌లు తలో వికెట్‌తీసారు. విజయంతో గుజరాత్ టైటాన్స్ టాప్‌కు దూసుకుపోయింది. 180 పరుగుల లక్ష్యంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు. శుభమన్‌గిల్ క్లాసీ బౌండరీలతో స్కోరు బోరున దపరుగులు పెట్టించాడు. సాహా యాంకర్‌రోల్ ప్లేచేసాడు. ఈ జోడీ జోరుకు రస్సెల్‌బ్రేకులువేసాడు.

పది పరుగులుచేసిన సాహాను ఔట్‌చేసాడు. 41 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింద.ఇ తర్వాత కెప్టెన్ హార్ధిక్‌పాండ్యాతోకలిసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను గిల్‌ముందుకునడిపాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. రెండో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హార్షిత్‌రాణా బ్రేకులువేసాడు. 20 బంతుల్లో 26 పరుగులుచేసిన హార్ధిక్‌ను ఔట్‌చేసాడు. ఆకాసేపటికే 49 పరుగులుచేసిన గిల్‌కూడా నరైన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

కెకెఆర్ బౌలర్ల వ్యూహాన్ని డేవిడ్ మిల్లర్, విజయ్‌శంకర్‌లు తిప్పికొట్టారు. ఇద్దరు మెరుపులు మెరిపించారు. విజయ్‌శంకర్ స్పిన్నర్ల బౌలింగ్‌లో విరుచుకుపడ్డాడు. క్షణాల్లో మ్యాచ్‌స్వరూపమే మార్చేశాడు. వరుణ చక్రవర్తివేసిన 17వ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది 24 పరుగులు పిండుకున్నాడు.

దీంతో మ్యాచ్ గుజరాత్‌వైపు మళ్లింది. ఈక్రమంలో 24 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. అదేజోరుతో తన జట్టుకు విజయం తెచ్చాడు. అంతకుముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫైలింగ్ టోటల్‌చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటింగ్‌లో రహ్మనుల్లా గుర్జాబ్ 39 బంతుల్లో 81 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఏడు సిక్సర్లుకూడా సాధించాడు. చివరిలో బర్త్‌డే బాయ్ రస్సెల్ 19 బంతుల్లో 34పరుగులుచేసాడు.

కోల్‌కత్తాకు మంచి టోటల్ ఇచ్చాడు. గుజరాత్ బౌలర్లలో షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. జోషువా లిటిల్ నూర్ అహ్మద్ చెరోరెండువికెట్లు తీసారు.



## పంజాబ్ క్రికెటర్లకు ప్రీతి ఆలూపరాఠాలు!

**మొహాలి:** బాలివుడ్ నటి ప్రీతి జింటా ఐపిఎల్‌ఫ్రాంచైజీలోని పంజాబ్‌కింగ్స్‌కు సహాయజమాని. ప్రస్తుతం ఐపిఎల్ సీజన్‌లో తన జట్టునుప్రోత్సహించే ఆమె గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని అభిమానులతో పంచుకుంది. 2009 సీజన్‌లో పంజాబ్‌క్రికెటర్లకోసం 120కిపైగా ఆలూ పరాఠాలను చేసినట్లు గుర్తుచేసుకుంది. ప్రీతిని ఒకక్రీడా ఛానెల్ యాంకర్ చేసిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. అబ్బాయిలు ఎంత తింటారనే విషయం మొదటిసారి అప్పుడే నాకు తెలిసింది. మేం దక్షిణాఫ్రికాలో టోర్నీ జరిగినపుడు అక్కంతా వారికి మంచి పరాఠాలు పెడుతున్నట్లు అనిపించలేదు. వెంటనే నేను చెఫ్‌లవద్దకువెళ్లి మీకు పరాఠా ఎలాచేయాలో నేర్పుతా అని చెప్పానన్నారు. అదిచూసిన ఆటగాళ్లు అన్నిరకాల పరాఠాలు చేయడం వచ్చా అని అడిగారని, అప్పుడే తాను మ్యాచ్‌లో మీరు గెలిస్తే ఆలూపరాఠాలుచేసిపెడతానని చెప్పానని, వారు విజయం సాధించారుని, దీనితో మా పంజాబ్‌క్రికెటర్లకోసం 120 పరాఠాలను తయారుచేసానని, ఇక అప్పటినుంచి ఆలూ పరాఠాలుచేయడం ఆపేశానని ప్రీతి జింటా సమాధానం ఇచ్చింది. వెంటనే ఆసమాధానం విన్న పక్కనే ఉన్న హర్భజన్‌సింగ్ స్పందిస్తూ ఇర్ఫాన్‌పఠాన్ ఒక్కడే 20 పరాఠాలు తిన్నాడని చెప్పడంతో అక్కడ అంతా నవ్వులు వెల్లివిరిసాయి.



## సెలక్షన్‌టీమ్ మీటింగ్స్‌లో నేనెప్పుడూ లేను!: రవిశాస్త్రి



**ముంబయి:** బిసిసిఐ సమావేశాల్లో లెక్కకుమించిన సభ్యులు పాల్గొనడం బిసిసిఐ రూల్స్‌కు విరుద్ధమని మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో టీం సెలక్షన్ సమావేశాల్లో చాలామంది పాల్గొనేవారని అంతమంది పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమన్నాడు. తనకు ఈ సమావేశాలపై ఎలాంటి అనుభవం లేదని, నేను జట్టుతో ఉన్న ఏడు సంవత్సరాల్లో ఒక్కసారికూడా సెలక్షన్ మీటింగ్‌కువెళ్లలేదని అన్నాడు. నన్ను ఎవ్వరూ ఆహ్వానించలేదు కూడా అని ఈ లాంగ్‌రన్‌లో జట్టులోని కుర్రాళ్లతోనే చాలాసమయం గడుపుతామని, కాబట్టి సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఓటింగ్ అవకాశం ఇవ్వకపోయినా సెలక్టర్‌దోరణి తెలుసుకోడానికైనా ఈ సమావేశంలో పాల్గొనాలని వివరించాడు. ప్రస్తుతం సెలక్టర్లమీటింగ్‌లో కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ ఇద్దరూ పాల్గొంటున్నట్లు తెలుస్తోందని, సెలక్టర్ల ఆలోచనావిధానం తెలిస్తే జట్టుకు ఏంకావాలోచేసే ఛాన్స్ ఉంటుందని, కానీ తనకు ఎప్పుడూ ఈ మీటింగ్‌లో పాల్గొనే ఛాన్స్‌రాలేదన్నాడు. అసలు ఈ మీటింగ్ ఎలా ప్రారంభం అవుతుందో కూడా తనకు అవగాహన లేదన్నాడు. ఎలా మొదలవుతాయో ఎలా ముగుస్తాయోకూడా తెలియదని, గడచిన మూడునాలుగేళ్లలో చాలామంది పాల్గొన్నారని, రూల్స్‌ప్రకారం ఈ మీటింగ్స్‌లో వాళ్లు పాల్గొనకూడదని, ఇది బిసిసిఐ రాజ్యాంగానికి విరుద్ధమని, కానీ వాళ్లంతా పాల్గొన్నట్లు సమాచారం ఉందని రవిశాస్త్రి అన్నాడు.


## రోహిత్ బర్త్‌డేకు భారీ కటౌట్!



**హైదరాబాద్:** ముంబయి ఇండియన్స్ టీమ్ కెప్టెన్ రోహి త్‌శర్మ 37వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగను న్నాయి. హైదరాబాద్‌లో రోహిత్‌కు ఉన్న కోట్లాది అభిమా నులందరూ కలిసి భారీఎత్తున కటౌట్ ఏర్పాటుచేస్తు న్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 1987 ఏప్రిల్ 30న జన్మించిన రోహిత్‌శర్మ ఆదివారం 36వ బర్త్‌డే జరుపకుంటున్నారు. ఓపక్క ఫ్రాంచైజీ ముంబయి ఇండి యన్స్ ఘనంగ ఏర్పాట్లుచేస్తుంటే ఆతడి ఫ్యాన్స్‌కూడా ఘనమైన ఏర్పాట్లుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ అభిమానులు ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో 60 అడుగుల కటౌట్ ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. సుదర్శన్‌థియేటర్‌ముందు ఈభారీ కటౌట్‌ను ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు. భారత్‌లో ఒక్రికెటర్‌కు ఇంత భారీ కటౌట్ ఏర్పాటుచేయడం ఇదేప్రథమం. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సినిమా హీరోల కటౌట్‌లే దర్శనమిస్తాయి. కానీ రోహిత్‌శర్మ బర్త్‌డే కారణంగా ప్రత్యేకంగా ఆతని కటౌట్‌ను ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. నగరంలో రోహిత్ అంటే చాలామంది పడిచచ్చేవారున్నారు. వారంతా ముంబయి ఇండియన్స్‌ను అందుకే అభిమానిస్తారు. సన్‌రైజర్స్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి అభిమానులు, సన్‌రైజర్స్ అభిమానులతో గొడవలుపడిన విడియోలు కూడా హల్‌చల్‌చేసాయి. అంతపిచ్చిగా అభిమానించే ఫ్యాన్స్ రోహిత్ బర్త్‌డేకు ఈ భారీ కటౌట్ ఏర్పాటుచేసి తమ అభిమానాన్ని చాటుకోవాలని భావిస్తున్నారు.

## రాహుల్ స్కోరుపై నెటిజన్ల సెటైర్లు!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసి సునామి సృష్టించింది. ఐపిఎల్‌లో రెండో అత్యధికస్కోరు నమోదుచేసింద.ఇ కైల్‌మేయర్స్, స్టోయినిస్ అర్థసెంచరీలకు ఆయుష్ బదౌని 43 పరుగులు, నికోలస్‌పూరన్ 45 పరుగులు తోడయి లక్నోభారీ స్కోరుకు మద్దతిచ్చింది. బదులుగా పంజాబ్‌కింగ్‌స 19.5 ఓవర్లలో 201పరుగులకే పరిమితం అయింది. లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ బ్యాట్‌తోచేసింది. రాహుల్‌వల్లే లక్నో ఇంత భారీ స్కోరుచేసిందని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. ఈమ్యాచ్‌లో రాహుల్ 12 రన్స్‌చేస్తే తొమ్మిది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రాహుల్ త్వరగా ఔట్ కావడంవల్లనే లక్నో భారీ స్కోరు సాధించిందని చెప్పారు. ఆ జట్టు 16 ఓవర్లలోనే 200 పరుగులుచేయడానికి కారణం కూడా ఇదేనని చెప్పారు. అందుకే ఐపిఎల్‌లోనిమిగిలిన జట్లు ఈ అంశం చూసి రాహుల్‌ను త్వరగా ఔట్‌చేయండంటా నెటిజన్లు సెటైర్లువేస్తున్నారు. ఇదే మంచి వ్యూహం అంటున్నారు. రాహుల్ త్వరగా ఔట్ అయితే లక్నో మోస్ట్ డేంజరస్ టీమ్ అంటూ జనాలు సెటైర్లు వేస్తున్నారు. ఈసీజన్‌లో రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్న లక్నో అత్యధిక స్కోరకు 159/8. అదే రాహుల్ 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఉన్న సందర్భాల్లో ఆజట్టుచేసిన అత్యల్ప స్కోరు 193/6. ఈసీజన్‌లో రాహుల్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఎదుర్కొనగా మూడు సందర్భాల్లో జట్టు 200కిపైగా రన్స్‌చేసింది. రాహుల్‌ఫ్యాన్స్ మాత్రం ఆతడిని వెనకేసుకొస్తున్నారు.193 చేసిన పిచ్‌కాకుండా మిగతావన్నీ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లే. అదే రాహుల్ రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్నది కఠినమైన పిచ్‌లపైనే అని సమర్థిస్తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.